సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | శుక్రవారం 15 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 284 / పేజీలు : 8 / వెల : రూ.2/-




## మార్చిలోనే ఏపీ

# టెన్త్, ఇంటర్ పరీక్షలు

**విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది విద్యాశాఖ. ఏప్రిల్‌లో ఎన్నికల కారణంగా విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇంటర్‌తో పాటు పదో తరగతి పరీక్షలనూ మార్చిలోనే నిర్వహించనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆయన విజయవాడలో పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. "సాధారణ ఎన్నికలు ఏప్రిల్‌లో ఉండనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థులు కలిపి 16 లక్షల మంది (టెన్త్లో 6 లక్షలు, ఇంటర్లో 10 లక్షలు) మంది పరీక్షలు రాయబోతున్నారు. అందుకే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే మార్చిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించాం. మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12గం.45ని. వరకు పరీక్షల సమయంగా నిర్ణయించాం.

పూర్తి వివరాలు 2వ పేజీలో

## ఉద్దానం ప్రజల బాధను...

# పాదయాత్రలో చూశా..



- ఉద్దానం ప్రజలకు ఇచ్చిన మాట ఇప్పటికీ గుర్తుంది
- ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం
- మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం
- దాదాపు రూ.85కోట్లతో నిర్మాణాలు చేపట్టాం
- సురక్షిత మంచి నీటి కోసం రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు
- కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం
- దేశ, విదేశాల నుంచి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రీసెర్చ్
- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం
- విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నాం
- నాన్ డయాలసిస్ రోగులకు కూడా రూ.5వేలు ఇస్తున్నాం
- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ రూ.10వేలకు పెంచాం
- ప్రతీ నెల పెన్షన్ల కోసం 12కోట్ల 54లక్షలు ఖర్చు చేస్తున్నాం
- మార్కాపురంలోనూ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

2 లో

**రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన సుజలధార ప్రాజెక్టు జాతికి అంకితం**



**శ్రీకాకుళం :** ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్కరోజులో వచ్చింది కాదని.. గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని.. పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కుప్పం నియోజవర్గానికి కూడా నీరు అందించలేదని, సొంత నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబుకు ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సీఎం దుయ్యబట్టారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్-200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సీఎం జగన్.. గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, "ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తులు మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్.. బాబు ఇంకో పార్ట్‌నర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి

## ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో

# సీఎం క్యాంపు కార్యాలయం

- ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకుంటాం
- ప్రజాభవన్‌లో ఉన్న ఆఫీసు కార్యాలయాన్ని కూడా ఉపయోగించుకుంటాం
- ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ఉన్న ఖాళీ స్థలంలో సీఎం క్యాంపు ఆఫీసు ఏర్పాటు చేస్తాం
- కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం..
- శాసనసభ భవనాలను సమర్థంగా వినియోగించు కుంటాం

..2వ పేజీలో



- భారాస ప్రభుత్వం సాగుకు 12.. 14 గంటలకు మించి విద్యుత్ ఇవ్వలేదు..
- శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటాం
- పాత అసెంబ్లీ భవనంలోనే కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి
- ఇప్పుడు ఉన్న అసెంబ్లీ భవనంలోనే శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ)లోని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాభవన్‌లో ఉన్న ఆఫీసు కార్యాలయాన్ని కూడా ఉపయోగించుకుంటామన్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ఉన్న ఖాళీ స్థలంలో సీఎం క్యాంపు ఆఫీసు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం చేశారు. శాసనసభ భవనాలను సమర్థంగా వినియోగించుకుంటామన్నారు. భారాస ప్రభుత్వం సాగుకు 12.. 14 గంటలకు మించి

## తుపాన్లను ఆపలేకపోవచ్చు.. కానీ నష్టాన్ని...

# నియంత్రించవచ్చు!

**పోలవరంలో ఎప్పుడూ నీళ్లు త్వరగా వస్తాయి...గోదావరి వరదలు ముందుగానే వస్తాయి**

**తుపాను కల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం**

- పోలవరం పూర్తయితే ఆ జాలాలు కృష్ణా డెల్టాకు వస్తాయి...
- నవంబరు, డిసెంబరు నెలలో తుపానులు ఎక్కువగా వస్తాయి
- పట్టిసీమ ద్వారా సకాలంలో సాగునీరు ఇస్తే..నవంబంలో పంటలు
- పులిచింతల జలాలు అత్యవసర పరిస్థితుల్లో తాగు, సాగు నీటి అవసరాలకు వినియోగించాలి
- విధిలేని పరిస్థితుల్లో పులిచింతల ప్రాజెక్టును ఆపరేట్ చేశారు
- కరవు కారణంగా 26 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేకపోయారు
- వేసిన కొన్ని చోట్ల వర్షాలు లేక, దిగుబడి రాక అరకొర పంట వచ్చింది
- నీటిపారుదల రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది...
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయే పరిస్థితికి వచ్చింది
- జాతీయ విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలి
- రహదారులకు రూ.2,600 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలుస్తోంది
- కరవు, తుపానులు వస్తే ఏం చేయాలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదు
- అంగన్వాడీల న్యాయపోరాటానికి తెదేపా అండగా ఉంటుంది
- ఆందోళనలు అణచివేస్తామని అనడం ప్రభుత్వానికి మంచిది కాదు
- తెదేపా అధినేత చంద్రబాబునాయుడు

2 లో

తుపాను లాంటి విపత్తులు వచ్చినప్పుడు వాటిని మనం ఆప లేక పోయినా.. నష్టాన్ని నియంత్రించవచ్చని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు.



**అమరావతి:** తుపాను లాంటివి వచినప్పుడు దాన్ని మనం ఆపలేకపోయినా.. కలిగే నష్టాన్ని నియంత్రించగలమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తుపాను కల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. "పోలవరం పూర్తయితే ఆ జాలాలు కృష్ణా డెల్టాకు వస్తాయి. పోలవరంలో ఎప్పుడూ నీళ్లు త్వరగా వస్తాయి. గోదావరి వరదలు కూడా ముందుగానే వస్తాయి. నవంబరు, డిసెంబరు నెలలో తుపానులు ఎక్కువగా

గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు



## గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని

# 44 ఏళ్లకు పెంచాలి

- వార్షిక జాబ్ క్యాలెండర్ జారీలో ప్రభుత్వం విఫలం
- ఉద్యోగాల భర్తీలో తెలంగాణ విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలి
- నాలుగున్నరేళ్ల నిర్లక్ష్యం యువత భవితను నాశనం చేసింది
- అధికారంలోకి రాకముందు చాలా హామీలిచ్చారు..
- ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఒక్కటి కూడా నెరవేర్చలేదు..
- ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ కేసులు పెడుతున్నారు
- పేదవాళ్లకూ వైకాపా దోపిడీదారులకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయి
- ఇసుక, మద్యం ఇలా ప్రతి దాంట్లో దోచుకుంటున్నారు..
- ఆరోగ్యశ్రీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరముంది
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్

2 లో

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్: యస్. సజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక



# ఉద్దానం ప్రజల బాధను పాదయాత్రలో చూశా..

(మొదటిపేజి తరువాయి) డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు" అని సీఎం ఎద్దేవా చేశారు. "విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారు" అంటూ సీఎం ధ్వజమెత్తారు. "ఉద్దానం అంటే ఉద్యానవనం అని అర్థం. ఉద్దానం ప్రజల బాధను పాదయాత్రలో చూశాను.



ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచి నీటి కోసం రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అ?త్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం" అని సీఎం పేర్కొన్నాం. కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సీఎం అన్నారు. పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇదీ అని గమనించాలి. సీఎం జగన్ ఏమన్నారంటే.. ఈ చంద్రబాబు నాయుడు గారికి పేదల ప్రాణాలంటే లెక్కే లేదు. తన సొంత నియోజకవర్గం కుప్పానికి గతంలో ఎప్పుడూ కూడా నీరిచ్చిన చరిత్రే లేదు. కుప్పానికి నీళ్లు ఇవ్వాలన్నా కూడా మళ్లీ అది జరిగేది మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే. మరి సొంత నియోజకవర్గం, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గాన్నే పట్టించుకోని ఈ వ్యక్తికి ఉత్తరాంధ్రపై ఏం ప్రేమ ఉంటుంది? ఉద్దానం మీద ఏం మమకారం ఉంటుంది ఆలోచన చేయాలి. ఇలా ఏ ఒక్కరి మీద కూడా మానవత్వం గానీ, మమకారం గానీ చూపించని ఈ చంద్రబాబు. 45 సంవత్సరాలు తన రాజకీయ జీవితం తర్వాత కూడా మూడు సార్లు తాను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన తర్వాత కూడా తన వల్ల ఈ మంచి జరిగింది ప్రజలకు అని చెప్పి చెప్పుకొనే దానికి ఒక్క మంచిపనీ లేదు. తన హయాంలో ఈ మంచి స్కీమ్ చేశాను, ఈ మంచి స్కీమ్ తీసుకురావడం వల్ల ప్రజలకు మంచి జరిగింది అని చెప్పుకొనే దానికి ఒక్క స్కీమ్ కూడా లేని పరిస్థితి. తాను మాట ఇస్తే ఆ మాట మీద తాను నిలబడ్డాడని, మాట కోసం ఎందాకైనా పోయాడని, నిలబెట్టుకున్నాడని కనీసం చెప్పుకొనేందుకు ఒక్క విషయం అయినా లేదు. ఇలాంటాయన ఎన్నికలు వచ్చే సరికే పొత్తుల మీద, ఎత్తుల మీద, జిత్తుల మీద, కుయుక్తుల మీద తాను ఆధారపడతాడు. ఈ పెద్దమనిషి మరో వ్యక్తి మీద కూడా ఆధారపడతాడు. ఒక దత్తపుత్రుడిగా యాక్టర్‌ను పెట్టుకొని డ్రామాలు ఆడతాడు. ఈ దత్తపుత్రుడు ఎవరంటే, ఎలాంటి వాడు అంటే.. మొన్న తెలంగాణలో తాను పోటీ పెట్టాడు. అభ్యర్థులను నిలబెడుతూ, తెలంగాణలో అన్నమాటలు వింటే ఆశ్చర్యం అనిపించింది. తెలంగాణలో తాను పుట్టనందుకు తెగ బాధపడిపోతున్నానంటాడు. తన దురదృష్టం అంటాడు. ఇలాంటి వ్యక్తి, ఇలాంటి డైలాగులు కొట్టిన నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్.. ఈ పెద్దమనిషి చంద్రబాబుకు ఇంకొక పార్టనర్. ఈ పెద్ద మనిషి ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెంలగాణలో డైలాగులు కొడతాడు ఈ ప్యాకేజీ స్టార్, ఈ మ్యారేజీ స్టార్. ఆంధ్ర రాష్ట్రానికి వ్యతిరేకంగా కొట్టిన ఇన్నిన్ని డైలాగులకు ఆయన పడిన ఓట్లు ఎన్నో తెలుసా? చివరికి ఇండిపెండెంట్గా నిలబడిన చెల్లెమ్మ



బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా ఈ దత్తపుత్రుడికి రాలేదు. డిపాజిట్లు కూడా రాలేదు. ఈ పెద్దమనిషికి చంద్రబాబు ప్రయోజనవర్గం ఉంది తప్ప, ఆంధ్ర రాష్ట్రంపై ప్రేమే లేదు. సొంత నియోజకవర్గం లేదు. వీరిద్దరూ కలిసి 2014 నుంచి 2019 మధ్య ఎన్నికల్లో కలిసి వచ్చారు. 2014-2019 మధ్య ఈ ఉద్దానం ప్రాంతానికి మంచి నీరు ఇవ్వడం ఎలా అని కనీసం ఆలోచన అయినా చేశారా అంటే అదీ లేదు. కనీసం ఉద్దానం ప్రాంతం ఇంత దారుణంగా ఉంది, ఇక్కడ కిడ్నీ రీసెర్చ్, ఆస్పత్రి నిర్మించారా అంటే అది కూడా లేదు. వీళ్ల బాబు అధికారంలో ఉండగా ఉత్తరాంధ్రకు చేసిన మంచీ లేదు. ప్రతి పక్షంలో ఉండి కూడా వాళ్లు ఉత్తరాంధ్రకు చేయని ద్రోహం కూడా లేదు. రాష్ట్రంలో అతిపెద్ద నగరమైన విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తాం అని మీ బిడ్డ అంటే ప్రతిపక్షంలో ఉండి అడ్డుకుంటున్న దుర్మార్గం వీరిది. ఉత్తరాంధ్రలో ఒక బిల్డింగ్ కట్టినా వీళ్లు ఏడుస్తాడు. మీ బిడ్డ నాలుగు ఆఫీసులు పెట్టినా ఏడుస్తారు. సీఎంగా నేను ఇక్కడికి వచ్చి ఉంటానన్నా ఏడుస్తారు. ఈ ప్రాంతంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, పోర్టు వస్తుందన్నా ఏడుస్తారు. ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజీలు, రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామంటే ఏడుస్తారు. ఈ ఏడుపంతా వేరే రాష్ట్రంలో శాశ్వత నివాసం అక్కడ ఉంటూ ఒక దొంగల ముఠాగా తయారయ్యారు. ఓ చంద్రబాబు ఓ రామోజీరావు, దత్తపుత్రుడు, రాధాకృష్ణ, టీవీ5 వీళ్లంతా ఒక దొంగల ముఠాగా తయారై మనమీద పడి ఏడుస్తుంటారు. వీళ్లలో ఎవరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. వీళ్లంతా ఉండేది హైదరాబాద్‌లో..ఇటువంటి నాన్ లోకల్స్ అంతా కూడా అక్కడుంటారు. కానీ మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ఏం చేయాలి? ఎక్కడ ఉండాలి? మన రాజధానులు ఎక్కడ ఉండాలి అని ఈ నాన్ లోకల్స్ వేరే రాష్ట్రంలో ఉంటూ వాళ్లు నిర్ణయిస్తామని మనకు చెబుతారు. దానికి తగ్గట్టుగా ఈనాడులో పెద్ద పెద్ద అక్షరాలు రాస్తారు, ఈటీవీ, టీవీ5, ఏబీఎన్, చంద్రబాబు, దత్తపుత్రుడు.. ఇవే కథలు.. రోజూ ఈ డ్రామాలు. వీళ్లలో ఏ ఒక్కరూ ఆంధ్ర రాష్ట్రంలో ఉండరు. ఈ నాన్ లోకల్స్ చెప్పినట్లు ఆంధ్ర రాష్ట్రంలో ఉండాలట. నేనుచెప్పిన విషయాలు ఆలోచన చేయాలి. అధికారం పోయినందుకు వీళ్లకు ఏడుపు, వారు ఏనాడూ ఇవ్వని విధంగా ఇంటింటికీ పెన్షన్ ఇస్తుంటే కూడా ఏడుపు. వారి హయాంలో ఇచ్చిన వెయ్యి పించన్ మనం 2250తో ప్రారంభించి ఏకంగా 3 వేలు చేస్తుంటే ఏడుపు. వారి హయాంలో విచ్చలవిడి దోపిడీని అరికట్టి, జన్మభూమి కమిటీలు రద్దు చేసి ప్రతి గ్రామంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ తెచ్చి ప్రతి పేద వాడికీ తోడుగా ఉండి నడిపిస్తుంటే ఏడుపు. వారు ఇవ్వని విధంగా, ఏకంగా మీ బిడ్డ ప్రభుత్వంలో 2.10 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ ఇచ్చినందుకు ఏడుపు. వారి ఐదేళ్ల పాలనలో నష్టపోయిన రైతన్నకు మీ బిడ్డ హయాంలో వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ, ఆర్బీకే వ్యవస్థ, పగటిపూటే నాణ్యమైన ఉచిత విద్యుత్, ఉచిత బీమా, సకాలంలో ఇన్ పుట్ సబ్సిడీ.. ఇవన్నీ రైతన్నకు మీ బిడ్డ అందిస్తున్నందుకు వీరంతా ఏడుపు. అక్కచెల్లెమ్మల్ని, పొదుపు సంఘాల్ని నిలువునా ముంచేసిన ఈ బాబుకు, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, జగనన్న అమ్మ ఒడి.. ఇవన్నీ కూడా పార్టీలు కూడా చూడకుండా మీ బిడ్డకు గతంలో ఓటు వేశారా లేదా అన్నది చూడకుండా ప్రతి అక్కచెల్లెమ్మకు మంచి చేయాలని అడుగులు వేస్తుంటే ఏడుపు. ఐదేళ్లు వాళ్లు అధికారంలో ఉండి కూడా కనీసం పేద వాడికి ఒక సెంటు ఇంటి స్థలం కూడా ఇవ్వలేదు నా అక్కచెల్లెమ్మలకు ఇళ్లు ఉండాలి, లక్షాధికారులు కావాలని తపన పడుతూ 31 లక్షల ఇంటి పట్టాలు వారి చేతిలో పెడితే ఏడుపు. ఏకంగా 22 లక్షల ఇళ్లు మీ బిడ్డ కట్టిస్తుంటే ఏడుపు. పేద పిల్లల బతుకులు మారాలి, వారి కుటుంబాల బతుకులు మారాలి, పేద పిల్లలు వెళ్తున్న గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీషు మీడియం చదువులు తీసుకొస్తే ఏడుపు. గోరుముద్ద, నాడు-నేడు కార్యక్రమాలు గవర్నమెంట్ బడుల్లో పెడితే ఏడుపు. 6వ తరగతి, ఆ పై తరగతుల పిల్లలకు, ప్రతి క్లాస్ రూమ్ డిజిటలైజ్ చేస్తూ ఐఎఫ్‌పీ ప్యానల్స్ తెస్తే ఏడుపు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్స్ ఇస్తే కూడా ఏడుపు. ఏకంగా 35 లక్షల ఎకరాలు హక్కులేని భూములకు, అసైన్డ్ భూముల మీద పేదవాడికి సర్వ హక్కులు మీ బిడ్డ కల్పిస్తే ఏడుపు. 2014-19 మధ్య వాళ్లు అధికారంలో ఉన్నారు. మేనిఫెస్టోలో 10 శాతం వాగ్దానాలు కూడా అమలు చేయని వీరు.. మీ బిడ్డ ఎన్నికల మేనిఫెస్టోను తెచ్చి ఖురాన్, భగవద్గీత, బైబిల్ గా భావిస్తూ 99 శాతం హామీలను అమలు చేస్తే ఏడుపు. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం మాత్రమే తెలిసిన ఈ చంద్రబాబు. బటన్ ఎలా నొక్కాలో తెలియని ఈ చంద్రబాబు. మీ బిడ్డ హయాంలో ఏకంగా 2.40 లక్షల కోట్లు మీ బిడ్డ హయాంలో నేరుగా బటన్ నొక్కుతున్నాడు. ఎక్కడా లంచాలు లేవు. వివక్ష లేదు. నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నా ఏడుపే ఏడుపు. మరో 1.70 లక్షల కోట్లు నాన్ డీబీటీగా పేద వారి కోసం ఇస్తున్నా కూడా ఏడుపే ఏడుపు. ఈ ఏడుపులన్నింటినీ కూడా కేవలం మరో మూడు నెలలు భరించండి. ఈ క్యాన్సర్ గడ్డల్ని, వచ్చే ఎన్నికల్లో పూర్తిగా తొలగించండి అని తెలియజేస్తున్నా. ఇటువంటి నాన్ లోకల్స్ అంతా, పేదల వ్యతిరేకులంతా, పెత్తందార్లంతా కూడా శాశ్వతంగా మన రాష్ట్రం వైపు కన్నెత్తి చూడకుండా తీర్పు ఇవ్వాలని మిమ్మల్నందరినీ సవినయంగా కోరుతున్నా. రాబోయే రోజుల్లో ఇంకా అబద్ధాలు ఎక్కువ అవుతాయి, మోసాలు ఎక్కువ అవుతాయి. ఎవరు మాట ఇచ్చారు. మాట మీద నిలబడింది ఎవరు అనేది కచ్చితంగా గుర్తు పెట్టుకోండి మీ బిడ్డ ధైర్యంగా మీ ముందుకు వచ్చి చెప్ప గలుగుతున్నాడు. మీ ఇంటికి, మీ కుటుంబానికి మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగి ఉంటే మాత్రం మీరే సైనికులుగా మీ బిడ్డకు నిలబడండి అని అడుగుతున్నాడు. ఇలా అడగగలిగే చిత్తశుద్ధి వాళ్లకు ఉందా? రాబోయే రోజుల్లో ఇంకా మోసాలు చేస్తారు. మీ బిడ్డ ఇంత ఇచ్చాడు, ఇంతకన్నా నాలుగింతలు ఎక్కువ చెబితే గానీ నమ్మరు అని చెప్పి.. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంచ్ కారు కొనిస్తామని చెబుతారు. మాటలు చెప్పడం చాలా సులభం, మాటలు చెప్పి మోసం చేసేవాళ్లను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో నమ్మకండని కోరుతున్నా. మంచి చేసిన చరిత్ర మీ బిడ్డకు ఉంది. మీ బిడ్డకు మీరు తోడుగా ఉండండి. ఆశీర్వదించండి. దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలు ఎల్లకాలం ఉండాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నా...

## ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో సీఎం క్యాంపు కార్యాలయం



(మొదటిపేజి తరువాయి) విద్యుత్ ఇవ్వలేదని చెప్పారు. శ్వేతపత్రం సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామన్నారు. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉపయోగకరంగా ఉండదని, మరో రూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామని సీఎం వెల్లడించారు. "శుక్రవారం బీఏసీ సమావేశం ఉంటుంది. శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటాం. పాత అసెంబ్లీ భవనంలోనే కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి. ఇప్పుడు ఉన్న అసెంబ్లీ భవనంలోనే శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోంది" అని సీఎం వివరించారు.

## గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలి

- ▶▶ వార్షిక జాబ్ క్యాలెండర్ జారీలో ప్రభుత్వం విఫలం
- ▶▶ ఉద్యోగాల భర్తీలో తెలంగాణ విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలి
- ▶▶ నాలుగున్నరేళ్ల నిర్లక్ష్యం యువత భవితను నాశనం చేసింది
- ▶▶ అధికారంలోకి రాకముందు చాలా హామీలిచ్చారు..
- ▶▶ ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఒక్కటి కూడా నెరవేర్చలేదు..
- ▶▶ ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ కేసులు పెడుతున్నారు
- ▶▶ పేదవాళ్లకూ వైకాపా దోపిడీదారులకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయి
- ▶▶ ఇసుక, మద్యం ఇలా ప్రతి దాంట్లో దోచుకుంటున్నారు..
- ▶▶ ఆరోగ్యశ్రీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరముంది
- ▶▶ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్



**అమరావతి:** గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీలో ప్రభుత్వం విఫలమైం దన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల నిర్లక్ష్యం యువత భవితను నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున నోటిఫికేషన్ల పేరుతో మరోసారి వంచనకు సిద్ధమయ్యారని లోకేశ్ విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనేదే వైకాపా కుట్ర అని లోకేశ్ విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా హామీలిచ్చారని.. ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లా యలమంచిలిలో విశ్రాంత ఉద్యోగులతో లోకేశ్ ముఖాముఖి మాట్లాడారు. పేదవాళ్లకూ వైకాపా దోపిడీదారులకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని చెప్పారు. అడ్డగోలుగా దోచుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఇసుక, మద్యం ఇలా ప్రతి దాంట్లో దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

## లోక్‌సభలో 14 మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు

**పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం ఉభయ సభల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా 14 మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది.**



14 మంది ప్రతిపక్ష ఎంపీలపై లోక్‌సభలో వేటు పడింది. వీరిని శీతాకాల సమావేశాలు పూర్తయ్యే వరకు సభ నుంచి సస్పెండ్ చేశారు. తొలుత ఐదుగుర్ని సస్పెండ్ చేయగా.. ఆ తర్వాత మరో 9 మందిపై వేటు పడింది. మొదట సస్పన్షన్‌కు గురైన వారిలో ప్రతాపన్, హిబీ ఈడన్, జోతి మణి, రమ్యా హరిదాస్, డీన్ కురియాకోస్ ఉన్నారు. సభాపతి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించారనే కారణంగానే వీరిపై చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తోంది. "టీఎన్ ప్రతాపన్, హిబీ ఈడన్, జోతిమణి, రమ్యా హరిదాస్, డీన్ కురియకోస్‌లు సభాపతి ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రవర్తించిన తీరును తీవ్రంగా పరిగణిస్తూ ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాం" అని తొలుత పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషీ సభలో పేర్కొన్నారు. ఈ తీర్మానం ఆమోదం పొందిన అనంతరం స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు. "లోక్‌సభలో భద్రతపై స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సూచనలు అడిగారు. ఈ సందర్భంగా వచ్చిన కొన్ని మెరుగైన సలహాలను ఇప్పటికే ఆచరిస్తున్నారు. ఈ అంశంపై రాజకీయాలు చేయవద్దు" అని ప్రహ్లాద్ జోషీ ప్రతిపక్షాలకు హితవు పలికారు. నిన్న లోక్‌సభలో అలజడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇక, సాయంత్రం 3 గంటలకు సభ ప్రారంభం కాగానే పార్లమెంట్‌లో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో బెన్నీ బెహనన్, వీకే శ్రీకందన్, మహమ్మద్ జావెద్, పీఆర్ నటరాజన్, కనిమొళి, కె.సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ పార్థిబన్, ఎస్ వెంకటేశన్, మాణికం ఠాగూర్‌ను సస్పెండ్ చేస్తూ సభలో ప్రహ్లాద్ జోషీ మరోసారి తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. అనంతరం రేపు ఉదయానికి లోక్‌సభ వాయిదా పడింది. అంతకు ముందు రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఓబ్రియన్ కూడా సస్పెండ్ అయ్యారు. నిన్న లోక్‌సభలో చోటు చేసుకొన్న తీవ్ర భద్రతా లోపంపై చర్చించాలని ఆయన పట్టుబట్టారు. బుధవారం పార్లమెంట్‌లో ఇద్దరు దుండగులు చొరబడిన విషయం తెలిసిందే. వీరికి మద్దతుగా బయట మరో నలుగురు పనిచేశారు. ఈ అలజడి నేపథ్యంలో పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. భవనంలోకి ప్రవేశాలపై ఆంక్షలు విధించారు. ఎంపీలు ప్రవేశించే 'మకర ద్వారం' నుంచి ఇతరులు వెళ్లకుండా నిషేధం విధించారు. మీడియాపైనా ఆంక్షలు కొనసాగుతున్నాయి. ముందస్తు భద్రతా తనిఖీలు నిర్వహించి మీడియా సిబ్బందికి పాసులు జారీ చేస్తున్నారు.

## మార్చిలోనే ఏపీ టెన్త్, ఇంటర్ పరీక్షలు: మంత్రి బొత్స

(మొదటిపేజి తరువాయి) మార్చ్ 18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1
మార్చ్ 19 న సెకండ్ లాంగ్వేజ్
20 న ఇంగ్లీష్, 22 తేదీ లెక్కలు, 23 న ఫిజికల్ సైన్స్, 26 న బయాలజీ, 27 న సోషల్ స్టడీస్ పరీక్షలు
28 న మొదటి లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)/ ఓఎస్ ఎస్ ఇ మెయిన్ లాంగ్వేహ్ పేపర్ -1
30 న ఓఎస్ఎస్ ఇ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2 ( సంస్కృతం, అరబిక్,పర్షియన్), వొకేషనల్ కోర్సు పరీక్ష
ఏడు సబ్జెక్ట్ లకే టెన్త్ పరీక్షలు నిర్వహణ
..అలాగే మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు ఉంటాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులందరూ పాసై 100 శాతం సక్సెస్ సాధించాలని ఆశిస్తున్నాం" అని మంత్రి బొత్స అన్నారు.

**ఇంటర్ ఫస్టియర్ షెడ్యూల్**

మార్చ్ 1 న సెకండ్ లాంగ్వేజ్ -1,
మార్చ్ 4 న ఇంగ్లీష్ పేపర్ -1,
6 న లెక్కలు పేపర్ 1 A, బోటనీ -1, సివిక్స్-1 ,
9 న లెక్కలు పేపర్ 1B, జువాలజీ-1, హిస్టరీ-1,
12 న ఫిజిక్స్ -1, ఎకనామిక్స్ -1
14 న కెమిస్ట్రీ-1, కామర్స్-1,సోషయాలజీ-1,ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ -1
16 న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, లాజిక్ పేపర్ -1, బ్రిడ్జి కోర్సు లెక్కలు-1 ( బైపిసికి)
మార్చ్ 19 న మోడర్న్ లాంగ్వేజ్- 4, జాగ్రఫీ- 1

**ఇంటర్ సెకండియర్ షెడ్యూల్**

మార్చ్ 2 న సెకండ్ లాంగ్వేజ్ -2,
మార్చ్ 5 న ఇంగ్లీష్ పేపర్ -2,
7 న లెక్కలు పేపర్ 2 A, బోటనీ -2, సివిక్స్-2 ,
11న లెక్కలు పేపర్ 2B, జువాలజీ-2, హిస్టరీ-2,
13న ఫిజిక్స్ -2, ఎకనామిక్స్ -215 న కెమిస్ట్రీ-2, కామర్స్-2,సోషయాలజీ-2,ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ పేపర్-2
మార్చ్ 18 న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-2, లాజిక్ పేపర్ -2, బ్రిడ్జి కోర్సు లెక్కలు-2 ( బైపిసికి)
మార్చ్ 20న మోడర్న్ లాంగ్వేజ్- 2, జాగ్రఫీ- 2

## తుపాన్లను ఆపలేకపోవచ్చు.. కానీ నష్టాన్ని నియంత్రించవచ్చు!

(మొదటిపేజి తరువాయి) వస్తాయి. పట్టిసీమ ద్వారా సకాలంలో సాగునీరు ఇస్తే.. నవంబర్ కంటే ముందే పంట చేతికొస్తుంది. తుపాను నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. పులిచింతల జలాలు అత్యవసర పరిస్థితుల్లో తాగు, సాగు నీటి అవసరాలకు వినియోగించాలి.



విధిలేని పరిస్థితుల్లో పులిచింతల ప్రాజెక్టును ఆపరేట్ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కరవు కారణంగా 26 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేకపోయారు. వేసిన కొన్ని చోట్ల వర్షాలు లేక, దిగుబడి రాక అరకొర పంట వచ్చింది. నీటిపారుదల రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది. రాష్ట్రంలోని ప్రాజెక్టులను కనీసం నిర్వహించలేకపోయింది. వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయే పరిస్థితికి వచ్చింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. గుండ్లకమ్మ గేట్ల మరమ్మతుల కోసం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం లేక గుత్తేదారులు ఆసక్తి చూపలేదు. ప్రాజెక్టుల నిర్వహణ సరిగా లేక పొలాలకు ఇవ్వాల్సిన నీళ్లు వృథాగా పోయాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "15 జిల్లాల్లో 22 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉంటే నష్టం తీవ్రత తగ్గేది. విపత్తులు వచ్చినప్పుడు ప్రజల్లో భరోసా కల్పించాలి. తుపాను కారణంగా రైతులు ఎంత పంట నష్టపోయారో ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించలేదు. జాతీయ విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలి. జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రానికి నేను లేఖ రాశా. విపత్తు కారణంగా రూ.3,711 కోట్ల నష్టం జరిగిందని చెబుతున్నారు. రహదారులకు రూ.2,600 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. పంట నష్టం కేవలం రూ.700 కోట్లు మాత్రమే జరిగిందన్నారు. కరవు, తుపానులు వస్తే ఏం చేయాలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదు. అంగన్వాడీల న్యాయపోరాటానికి తెదేపా అండగా ఉంటుంది. ఆందోళనలు అణచివేస్తామని అనడం ప్రభుత్వానికి మంచిది కాదు. ఒక్క ఛాన్స్.. పాపం ప్రజలకు శాపంగా మారింది. ఇంత వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. 24 శాతం నిరుద్యోగంతో ఏపీ నంబర్ వన్‌గా ఉంది. వైకాపా నేతల లెక్కలు మొత్తం తారుమారు అయ్యాయి" అని చంద్రబాబు అన్నారు.

సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక



# ఈజీ ఇంగ్లీష్ బై సుజాత

**తాళ్లపూడి డిసెంబర్ 14సీమకిరణం :** ప్రముఖ యూట్యూబర్ ఈజీ ఇంగ్లీష్ బై సుజాత ఛానల్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠాలను, వ్యాకరణాన్ని,,ఇంగ్లీష్ లో



మాట్లాడే లా తీర్చిదిగుతున్న కవులూరి సుజాత తన ఛానల్ కి 5లక్షలు పై బడి సబ్స్క్రైబర్స్ ఈ రోజుతో పూర్తి అయినందున తనను మానవత జిల్లా ఎడ్యుకేషన్ సభ్యులు మరియు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుజాత ను అభినందించారు..2020 లో తన యూట్యూబ్ ను ప్రారంభించి వందలతో ప్రారంభ మైన వీక్షకులు నేను 5 లక్షలు పైబడి ఆన్ లైన్ లో పాఠాలు వినడం మరియు నేర్చుకోవడం చాలా గర్వించదగ్గ విషయం అని , గత ఏడాది యస్.ఐ మరియు కానిస్టేబుల్ పరీక్షార్థులకు మరియు వేసవి శిబిరం లో పిల్లలకు ఇంగ్లీష్ జ్ఞానాన్ని అందించిన సుజాత అభినందనీయులు అని జోడాల కొనియాడారు..వివాహమై, పిల్లలు కలిగి ఒక వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ గ్రామీణ యువతకు మార్గదర్శి గా మారిన సుజాత గోపాలపురం నివాసి మరియు తిరుగుడుమెట్ట సచివాలయం లో ప్రొటెక్షన్ సెక్రటరీ గా పని చేయడం గర్వకారణం అని అన్నారు.. గ్రామీణ వ్యక్తులు ఏదైనా సాధించగలరు అని. స్త్రీ తన శక్తి సామర్థ్యాలతో ఎన్ని పనులనైనా చేయగలదు అని నిరూపించింది అని వారిని కొనియాడారు.ఈ సందర్భంగా వారికి తహసిల్దార్ కార్యాలయం లో అభినందనలు తెలియజేశారు.

### కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలి అని

# తపాలా ఉద్యోగుల నిరసన ప్రదర్శన

**కదిరి డిసెంబర్ 12 సీమకిరణం:** కదిరి పట్టణంలో తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పనిదినాల విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 3 వ రోజు గురువారం




కదిరి లో నిరవధిక సమ్మె చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి.ఉద్యోగులకు గ్రూపు బీమా, గ్రాట్యుటీ బీమాను రూ.ఐదు లక్షలకు పెంచాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు ఇస్తూ ఆర్థిక ఉన్నతి కల్పించాలని, కమల్లేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి లీడర్స్, చేపట్టిన, సమస్యలు ఉద్యోగులు, చేపట్టి నిడిమామిడి , నూర్ మౌల, ఉమామహేశ్వర రావు, రాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటనను

# విజయవంతం చేద్దాం

**ఎంపీపీ యుగంధర్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 14సీమకిరణం:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన చిన్నగొట్టిగల్లు మండల పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జగనన్న సమావేశ



మంది రంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై సమీక్షిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిం చాలని ఆయన సూచించారు. ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయా పంచాయతీల పరిధిలో ఉన్న సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి యువత నడుం బిగించాలన్నారు. ఈ నెల 16 17 18వ తేది లో మూడు రోజులు పాటు మండలంలోని ఆయా పంచాయతీ పరిధిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటనన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వరూప మహేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్స్ సభ్యులు అన్వర్ భాష సర్పంచులు సాకిరి భూపాల్, శంకర్ రెడ్డి,మనోహర్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ద్వివాంగుల పరికరాలు అందజేత

**సదరం పత్రాల పరిశీలనతో పరికరాలను అందజేస్తాం**





**హొళగుంద డిసెంబర్ 14సీమకిరణం:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ సుహాసినమ్మ ఆధ్వర్యంలో ఏపి డిఫరెంటు ఏబుల్డ్, సీనియర్ సిటిజన్స్ అసిస్టన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ద్వివాంగులకు ఉచితంగా నీతి ఆయోగ్ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పరికరాలను అందిస్తున్నట్లు పిఅండ్ డిఒ సునీత ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలోనే సమావేశ భవనంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారి సదరం పత్రాలను పరిశీలించి ద్వివాంగులకు వారి వారి అర్హతను బట్టి, పరీక్షించి కొలతలను తీసుకొన్నారు.నీతి ఆయోగ్ ద్వారా పరికరాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టోటిక్ అండ్ ఆర్థోపెడిక్ నిపుణులు సుందరయ్య ,ఆడియాలజిస్ట్ నిఖిల్, డాటమ్యాన్ రుత్విక్ మండల ఎబిఎస్ రవిశంకర్ గ్రామ కార్యదర్శులు, దివ్యాంగులు తదితర ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించండి

**జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు డిసెంబర్ 14సీమకిరణం** జిల్లాలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఎపిఎస్పిడీసీఎల్



అధికారులను అదేశించారు.గురువారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ల ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎపిఎస్పిడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నేటి సత్ సంకల్పం రేపటి వెలుగుకు సహకారం అవుతుందన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అవుతుందని అందుకు గాను ఇంధన పరిరక్షణ కొరకు ఎల్ఈడి బల్బ్ ల వాడకం గురించి, కరెంట్ ఇస్త్రీ పెట్టెల వాడకం, ఎక్కువ స్టార్ లు వున గృహోపకరల వాడకం తదితర వాటి గురించి ప్రజలకు తెలియచేసి విద్యుత్ ను పొదుపుగా వాడే విధంగా ప్రజలకు ఈ వారోత్సవాల్లో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఏపీఎస్పిడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఈఈ లు ఓబులేసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 16న తెనాలిలో స్వరాలయ వేదిక రజతోత్సవాలు

**సినీనటి, నర్తకి మంజు భార్గవికి 2023- జీవన సాఫల్య పురస్కారం..పత్రికా రంగంనుంచి సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు'కు పురస్కారం**

**తెనాలి డిసెంబర్ 14సీమకిరణం :** ప్రముఖ సినీనటి, నర్తకి మంజుభార్గవికి జీవన సాఫల్య పురస్కారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా పత్రికా రంగంనుంచి సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు'కు సత్కారం చేయనున్నారు. అలాగే వివిధ రంగాలలో సేవలు అందించిన విశేష వ్యక్తులకు కూడా తెనాలిలో జరిగే స్వరాలయ వేదిక వారినందరినీ సత్కరించనున్నట్లు స్వరాలయ వేదిక వ్యవస్థాపకులు లక్కరాజు వెల్లడించారు. ఈనెల 16న శనివారం సాయంత్రం ఐదుగంటలకు తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో స్వరాలయ వేదిక రజతోత్సవాలు జరుగనున్నయని సంస్థ వ్యవస్థాపక్షులు సాయిలక్కరాజు మీడియా తెలిపారు . తమ 500వ కార్యకమం సందర్భంగా ప్రముఖ సినీనటి, నర్తకి మంజు భార్గవికి 2023- జీవన సాఫల్య పురస్కారం ఇవ్వనున్నట్లు నిర్వాకులు తెలిపారు. అలాగే పత్రికా రంగంలో ఉంటూ విశిష్టమైన సేవలను సమాజానికి అందిస్తున్న సీనియర్ జర్నలిస్టు నిమ్మ రాజు చలపతిరావును కూడా ఘనంగా సన్మానించనున్నారు. సంగీత రంగంలో చింతలపాటి



మంజులత పురస్కారాలు అలాగే వివిధరంగాలకు చెందిన ఎం. సత్యవర్ధన్ లలిత, ఎం సైదులు తదితరులు ఆత్మీయ పురస్కారాలను అందుకోబోతున్నారు. ఈ కార్యక్రమంలో లలితి సంగీతం భక్తి సంగీత కచేరీలు జానపద కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు, పద్య గానం, వచనకవిత్వం,తెలుగు గజళ్లు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లక్కరాజు,



సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు అన్నా బత్తుని శివ కుమార్, తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, మాజీ మంత్రి మండల బుద్ధ ప్రసాద్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాజీ శాసనసభ్యులు గోగినేని ఉమ తదితరులు హాజరుకానున్నారు.

# విద్యార్థులకు చదివే విలువైన భవిష్యత్తు

**జిల్లా విద్యాధికారి విశ్వనాథ్ నాయక్**

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 14 సీమకిరణం :** విద్యార్థులకు చదివే విలువైన భవిష్యత్తు అని జిల్లా విద్యాధికారి విశ్వనాథ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం చిన్న



గొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమీక్ష సమావేశం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యాచాల విలువైనదని తమ పిల్లలను సక్రంగా చదివించుకోవాలని ఆయన అన్నారు కొందరు విద్యార్థులు కళాశాలకు సక్రమంగా రాకపోవడం వల్ల పరీక్షల్లో తప్పు పోతున్నారని దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు పాడైపోతుందని తల్లిదండ్రులు విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. అంతేకాకుండా తమ పిల్లలు కళాశాలకు వస్తున్నారా లేదా జులాయిగా తిరుగుతున్నారా అని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులకు ఉంటుందని ఆయన గుర్తించారు అలాగే తల్లిదండ్రుల దగ్గర నుండి సెల్ ఫోన్లు దూరం చేయాలని లేకపోతే చదువులకు దూరం అవుతున్నారని దీని ద్వారా ఉన్నత చదువులకు చదవడానికి అడ్డంగా ఉంటుందని తెలిపారు ఇప్పటికైనా విద్యార్థులు తల్లిదండ్రుల మేలుకొని తమ పిల్లల భవిష్యత్తు యుద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రి దేనని ఆయన గుర్తించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉన్నట్లయితే అమ్మబడి పబ్లిక్ పరీక్షలకు అనుమతించే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సి ఆర్ పి యప్నూతన సభ్యులు నియామకం

**దగదర్తి డిసెంబర్14 సీమకిరణం :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర రెండవ ఆఫీస్ అయిన పీ పీ కుంట దగ్గర రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కళ్యాణ్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు మాట్లాడుతూ చాట్ల వెంకటమ్మ వైఎస్ ఆర్ కడప జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షులుగా, గోవిందు బాలాజీ కలువాయి మండల అధ్యక్షులుగా నియమించినట్లు



తెలిపారు, నూతన సభ్యులు చట్టం పరిధిలో పనిచేయాలన్నారు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషనర్ ఉత్తర్వుల ప్రకారం నవంబర్ 22 వ తేదీ నుండి డిసెంబర్ 8 వ తేదీ వరకు బాధ్యతగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఫోరం సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని సూచించారు విక్రయదారులు నాణ్యత కలిగిన వస్తువులను విక్రయించాలని ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని లేకుంటే అధికారులతో కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్లాస్టిక్ సంచులు వాడకం పర్యావరణానికి సంబంధించి చాలా ముప్పు అని చెప్పారు ప్లాస్టిక్ వాడకం నిషేధించి గుడ్డ సంచులను మాత్రమే వాడాలని తెలిపారు వినియోగదారులు ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని కోరారు, వినియోగదారులు ఎక్కడైనా ఇబ్బందులకు గురైతే వెంటనే ఫోరం సభ్యులను సంప్రదించాలని, ఆధారాలతో ఫోరం లో ఫిర్యాదు చేస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామన్నారు నూతన సభ్యులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవి అప్పగించారని ఎక్కడా పొరపొచ్చాలు లేకుండా క్రమశిక్షణతో పనిచేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కళ్యాణ్, నూతన సభ్యులు, వెంకటమ్మ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


# కురువ మహా సింహ గర్జనతో మన సత్తాను చాటుదాం

**కురువలను రాణించకుండా ఆపే ప్రయత్నం జరుగుతుంది... కురువలు ఇప్పటినుంచైనా మేల్కొనాలి**


**నా పుట్టినిల్లు,మెట్టినిల్లు కూడా ఆలూరు నియోజకవర్గమే... నాది బళ్లారి కాదు - శశికళ కృష్ణమోహన్**

**హొళగుంద/ఆలూరు డిసెంబర్ 14 సీమకిరణం:**


కురవలంటే కులం కాదు ఓ ఐకమత్యానికి చిహ్నమని, అలాగే గతం నుండి ఇప్పటిదాకా కురువలను ఎన్నో రాజకీయ పార్టీలు



పావులుగా వాడుకునే తమను అన్ని రంగాలలో ఎదగకుండా తొక్కి వేసే క్రమంలోనే తమపై అబాండాలను సృష్టిస్తున్నారని ఇప్పటికైనా కురువ సోదరులు ఈ విషయాన్ని గ్రహించి అందరూ కలిసికట్టుగా తమ సత్తాను చాటే ఘడియ వచ్చిందని అందుకే ఈ నెల 24వ తారీఖున జరగబోయే కురువ మహా సింహ గర్జనలో ప్రతి ఒక్కరూ కురువ బాంధవులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలూరు నియోజకవర్గం మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ కురువ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని ఆలూరు పట్టణంలో తన నివాసం వద్ద కురువ బాంధవుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో పలువురు కురువలో లేవనెత్తుతున్న సమస్యలపై ఆమె మాట్లాడారు. స్వాతంత్రం రాక ముందు నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తమకు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ కుల జాబితాలో స్థానం పొందాలన్నదే తమ ఆకాంక్ష అని దీని నిమిత్తం తాము ఎన్నోసార్లు పోరాటాలు కూడా సాగించామని తెలిపారు. అయితే దీనిపై కొంతమంది పనిగట్టుకొని మరి ఎవరో చెప్పిన మాటలు విని తమపై అనాలోచితంగా మాట్లాడుతూ అవగాహన లోపంతో తమ తమ కులాన్ని అలాగే తాము ఎన్నో ఏళ్లుగా ఎన్నో సమస్యలు హక్కులు వాటిని పరిరక్షించడంలో అలాంటి వారి తప్పిదాల వల్ల తాము విఫలమవుతున్నామని ఎద్దేవ చేశారు. అయితే తమ కుల బాంధవులు ఎవరో చెప్పిన మాటలు విన్న మాటలు కాకుండా ఏకంగా అందరూ ఐక్యంగా ఉండి, తమ సమస్యల పరిష్కార పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం తమపై రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఉన్నా కూడా కురువలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాము అహర్నిశలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని, అన్నారు. అసలు కురువలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన ఎస్సీ సర్టిఫికెట్ ఇలాంటి వారు చేసే రాజకీయ అనాలోచితం వల్లే మాదాసి మా దారి కురువలో తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో వెనుకబడి ఉన్నామని అన్నారు. తమలో కొంతమంది చేసే ప్రజాస్వామిక అనాలోచిత పనుల వల్లే తాము ఇప్పటిదాకా ఇతరుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారామని పేర్కొన్నారు. జిల్లాలో ఒకో నియోజకవర్గంలో సుమారు కురువలో 50వేల నుండి 60 వేల వరకు జనాభా కలిగి ఉన్న 10 శాతం ఉన్న వారి చేతిలో కీలుబొమ్మలుగా ఉండటంతో తాము అన్ని రంగాలలో వెనుక బడి ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం ఇతరులు తమపై



అపోహలతో చేసిన కొన్ని విషయాల వల్లే ప్రస్తుతం నియోజకవర్గంలో మాత్రమే కాకుండా జిల్లా మొత్తంగా కురువలు అన్ని రంగాలలో రాణించాలంటే ముందు చట్టసభలలో తాము కూడా ఓ ప్రజా ప్రతినిధిగా ఎదగాల్సిన బాధ్యత తమపై ఎంతైనా ఉందని అందుకోసం జిల్లాలో ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తమ సామాజిక వర్గానికి పార్టీలకతీతంగా రెండు ఎంపీ స్థానాలు మరియు 7 అసెంబ్లీ స్థానాలలో తమకు కూడా ప్రాధాన్యతను కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఇందుకుగాను ఇప్పటికే కర్నూలు జిల్లా నుండి ఎంపీ స్థానంలో పోటీ చేయటం కోసం తమ సామాజిక వర్గానికి చెందిన పంచలింగాల నాగరాజు సిద్ధంగా ఉన్నారని, అలాగే ఆదోని ఆలూరు పత్తికొండ మంత్రాలయం కోడుమూరు తదితర ప్రాంతాలలో అధిక మొత్తంలో ఉన్న మా సామాజిక వర్గానికి రాజకీయంగా ఎదిగేందుకు పలు పార్టీలో తమకు టిక్కెట్లు కల్పించి రాజకీయంగా ఎదిగేందుకు ఓ అవకాశం ఇవ్వాలని ఆమె పలు పార్టీలను కోరారు. అంతేకాకుండా కురవలు అని తమకు తెలిసిందే తమ పదవ తరగతి సర్టిఫికెట్లు తమ చేతిలో వచ్చినప్పుడు అని అప్పటిదాకా తాము కురువలో ఏ రిజర్వేషన్ కేటగిరీలో వస్తారో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు. 1956వసంవత్సరం తర్వాత తాము కురువ సామాజిక వర్గంలో శైవలు వైష్ణవులుగా విభజింపబడి బళ్లారి జిల్లా పక్కనే ఉండటంతో కురువ కాస్త కురుబగా మారిపోయిందనీ, అంతేకాకుండా రాజ్యాంగబద్ధంగా బీసీ కులంలో 136 కులాలు ఉన్న అందులో కురువ లేదని, ఎస్సీలలో 64 కులాల లిస్టులలో సీరియల్ నంబర్ 31 నందు మాదాసి కురువ అని పొందుపరచటమైనదనీ దీన్నే ప్రాతినిథ్యం వహిస్తూ కురువలకు ఎస్సీ ధృవీకరణ పత్రాలను అందజేయాలని, దీనికోసం జీవో నెంబరు 53 వచ్చినా కూడా రెవెన్యూ అధికారుల్లో తమను అడుగడుగునా అడ్డగిస్తూ మాదాసి కురువ మా దారి కురువలను ఎస్సీ సర్టిఫికెట్లు రాకుండా వివక్షకు గురి చేస్తున్నారని దీనిపై పోరాటాలు సాగించాలంటే ప్రతి ఒక్కరూ మనలో ఉన్న తారతమ్యాలను వదిలివేసి కులప్రాతపదికన కురువ మహా సింహగర్జనకు తరలివచ్చి, రాజకీయంగా, తమ బలాన్ని గళాన్ని చూపే సమయం వేదికగా ఈనెల 24వ తేదీన ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు జరగబోయే కురువ మహా సింహ గర్జనకు పార్టీలకతీతంగా రాజకీయాలకు అతీతంగా కురువలో హాజరై కురువలంటే కులం కాదు ఓ ఐక్యమత్యపు బలం అని చాటి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సింహ గర్జన ఏ పార్టీకి గానీ ఏ వ్యక్తికి కానీ చెందినది కాదు అని తెలుసుకొని, దీన్ని రాజకీయం చేయకుండా తమ సమస్యల పోరాటం కోసం ఓ వేదికగా చూస్తూ గురవయ్య దాసప్ప గుడిగట్ల పూజారుల్లో గణాచారులకు గౌరవ వేతనం ఇవ్వాలని జనాభా ప్రకారం తమ సామాజిక వర్గానికి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల సీటులను కేటాయించాలని, వైద్యం ఉపాధి తదితర రంగాలలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా, భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న మేము 7778/31-12-2007ను రద్దు చేయాలని, జనాభా ప్రాతిపదికన కురువలకు రిజర్వేషన్ పరంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, గొర్రె మేకల కాపరులకు వయోపరిమితి లేని ఉచిత బీమా పథకం కింద పది లక్షల బీమా ను ఇవ్వాలని, అపరిమిత జీవన ఆరోగ్య కార్డులు జారీ చేసి విశిష్ట ప్రోత్సాహక సేవా అవార్డులను ప్రకటించాలని అలాగే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కొండగట్టు ప్రాంతాలను వీడు భూములను కురువలకు బి పట్టా రూపంలో జారీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన అంశాలను ప్రభుత్వానికి విన్నవించేలా కురవలు ఐక్యం గా ఉండే తమ సమస్యలను పరిష్కరించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాదాసి మా దారి కురువ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దిబ్బనకంటి రంగన్న, మార్లమడికి కృష్ణమోహన్, రాష్ట్ర బీసీ సాధికారక సంఘం సభ్యులు పంచలింగాల నాగరాజు, మాదారి కురువ పరిరక్షణ సమితి అధ్యక్షులు కేబి పెద్దయ్య, ఆలూరు సీనియర్ నాయకులు కురువ జయరాం, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల కురువ కులస్తుల సమన్వయకర్త తిమ్మప్ప, కురువ సంఘం నాయకులు మాన్వి దేవేంద్రప్ప, పరమేష్, కమ్మరచెడు దేవేంద్రప్ప మురళీకృష్ణ ,ఎల్లార్తి దర్గన్న, వందవాకిలి శేషప్ప, ఎండి హళ్లి నాగరాజు, రంగస్వామి, తదితర కుల బాంధవులు మరియు ఇతర మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం RNI APTEL / 2018/76380
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం 15 డిసెంబర్, 2023

## ఎన్నికలు వస్తున్నాయనే

# పగటి వేషాలు..!

- ▶▶ 14 ఏళ్లు సీఎంగా ఉండి బాబు చేసింది శూన్యం
- ▶▶ వ్యవసాయం దండగ అని చెప్పిన ఘనుడు చంద్రబాబు
- ▶▶ ఈరోజు ఓట్ల కోసం రైతులపై కపట ప్రేమ
- ▶▶ టీడీపీ పాలనలో డిజైన్ లోపం వల్లే పోలవరం ఆలస్యం
- ▶▶ వైసీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి
- ▶▶ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం
- ▶▶ సీఎం జగన్ ప్రత్యేక చొరవతో అనంతలో అభివృద్ధి
- ▶▶ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం డిసెంబర్ 14 సీమకిరణం :** ఎన్నికలు వస్తున్నాయని తెలిసే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా జనం వద్దకు వస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అలాంటి నాయకులను







విశ్వసించే పరిస్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం రంగస్వామి నగర్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బోర్డు, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు పేదల సంక్షేమం కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు..ఈ రోజు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ సీఎం జగన్‌పై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక పోలవరంను నిర్వీర్యం చేసి, పట్టిసీమ పేరుతో డ్రామాలు ఆడారని అన్నారు. వాస్తవానికి కేంద్రం నిర్మించాల్సిన ప్రాజెక్టును కమీషన్ల కోసం చంద్రబాబు తీసుకుని అస్తవ్యస్తంగా మార్చారని తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన డిజైన్ లోపం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందన్నారు. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మహిళా సాధికారత వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు దోపిడీ చేస్తే ఈరోజు వాలంటీర్లు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ.. అనంతపురంలో వరదలు వచ్చిన సమయంలోనూ ఏ మాత్రం బెదరకుండా సేవలు చేశారన్నారు. అలాంటి వాలంటీర్లను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నాలను ప్రతిపక్షాలు చేయడం దుర్మార్గమన్నారు. "పేదలకు మంచి చేస్తున్న జగన్ ముఖ్యమంత్రిగా వైదొలగాలంట.. పెత్తందారులకు దోచిపెట్టే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ వాళ్లు ఒక్కట్కె అధికారంలోకి వచ్చి దోచుకుంటారంట.. ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?" అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కాకపోతే వాలంటీర్ల వ్యవస్థను కూడా తీసి వేస్తారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే పరిస్థితి కూడా ఉండదన్నారు. గతంలో చంద్రబాబు పాలనకు..ఇప్పుడు జగన్ పాలనకు మధ్య తేడాను గమనించి మరోసారి వైసీపీని ఆదరించాలని కోరారు. అనంతపురం నగరంలో సీఎం జగన్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణారెడ్డి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ రమణారెడ్డి, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, కార్పొరేటర్లు దుర్గాదేవి, శ్రీనివాసులు, టివి చంద్రమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్ర, పాన్ సాధిక్, పెట్రోల్ వెంకటరాముడు, పుల్లన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో హైకోర్టు బెయిల్

# ఉత్తర్వులు మంజూరు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 14 సీమకిరణం :** శ్రీ సత్య సాయి జిల్లా జనసేన ధర్మవరం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పై ఇటీవల వైసిపి నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో హైకోర్టు బెయిల్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, వాటి ప్రతులను వన్




టౌన్ పోలీసులకు సమర్పించడం జరిగిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలపై నాటి అధికార పార్టీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసిన చట్ట ప్రకారం తాము ఎదుర్కొంటామని తెలిపారు. తెలుగుదేశం న్యాయవిభాగం రాష్ట్ర కోశాధికారి హైకోర్టు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది ఎంకే కాలువ అంజన్ రెడ్డి, ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెలుగుదేశం న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంపి సుబ్బారావు ఇచ్చిన బేయిల్ ప్రత్రులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, గొట్లూరు జీవి, దాము, తలారి ప్రతాప్, జయరాం, నత్తి శ్రీరామ్ రెడ్డి, చిలకం సుధాకర్ రెడ్డి, భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చూడాలి

### సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ జూటూరు హేమలత







**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14సీమకిరణం :** రాష్ట్ర ప్రభుత్వం చిప్పగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందని,పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని వ్యవసాయ అధికారులకు ఎంపిపి జూటూరు హేమలత కోరారు.గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సివి.కొండయ్య ఆధ్వర్యంలో,ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ,వైసీపీ మండల కన్వీనర్ జూటూరు మారయ్య హాజరయ్యారు. సమావేశంలో ఎంపీపీ జూటూరు హేమలత అజెండాలోని అంశాల వారీగా పలు శాఖలు సమీక్ష నిర్వహిస్తుండగా వైస్ ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ నంచర్ల గ్రామంలో వ్యవసాయ అధికారులు పంట నమోదు సరిగా చేయడం లేదని,సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన వ్యవసాయ అధికారి జయలక్ష్మి నంచర్ల గ్రామంలో మరోసారి పర్యటించి అందరి రైతుల కు సమాచారం అందించి, పంట నమోదును చేస్తామన్నారు.అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతున్న సమయంలో బేల్డోన గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి కలుషితమైన త్రాగునీటి,వాటర్ బాటిల్ తీసుకొని సభలో ఈ నీరు ఎలా తాగాలి అంటూ ఆందోళన వ్యక్తం చేసింది. నెలల తరబడి ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అడ్రస్ కనిపించడం లేదని, కలుషిత నీటిని మేము త్రాగలేమని ఎవరికి చెప్పుకోవాలి అంటూ నిలదీశారు.ఈ నీటిని త్రాగితే వాంతులు, విరోచనాలు,విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆందోళన చెందారు. కలుషిత వాటర్ బాటిల్ తీసుకొచ్చి అధికారులకు ప్రజా ప్రతినిధులకు చూపించారు.వెంటనే బెల్డోన రిజర్వాయర్,ఖజిపురం రిజర్వాయర్ లో వాటర్ బెడ్లను శుభ్రం చేయకపోతే ప్రజలంతా అనారోగ్యాల బారిన పడి,ఆస్పత్రి పాలు అవుతారని దీనికి అధికారులే కారణం కూడా అవుతారని పేర్కొన్నారు.ఆర్టీసీ అధికారులు మాట్లాడుతున్న సమయంలో దేవిలాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ కలుగజేసుకుంటూ సాయంత్రం 6 గంటలు దాటితే గుంతకల్లు నుండి ఆలూరు కు ఆర్టీసీ బస్సు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు.గత సమావేశంలో ఆర్టీసీ బస్సు సమస్య లేవనెత్తిన ఇంతవరకు పరిష్కారం కాకపోవడంలో అర్థం ఏమిటనీ ఆరోపించారు. దీంతో ఎంపిడిఓ సివి కొండయ్య కలెక్టర్ కు తీర్మానం రాసి పంపుతానన్నారు. అసలు గుంతకల్ డిపో మేనేజర్ కు బుద్ధి ఉందా అంటూ, ఇష్టానుసారంగా బస్సులు నడుపుతూన్నారని, సమయానికి బస్సులు నడపకుండా...వరుసగా మూడు నాలుగు బస్సులు వెళుతున్నాయని ఆరోపించారు.కనీసం దేగలహాల్ గ్రామానికి విద్యార్థులు పాఠశాలకు సమయానికి వెళ్ళడానికి బస్సు నడపాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై అజెండాలో వారీగా అధికారులతో చర్చ కొనసాగింది. సర్వసభ్య సమావేశం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య వాడివిడిగా చర్చ కొనసాగింది. అధి కారులు మాత్రం సమావేశాలకు తూతూ మంత్రంగా హాజరై, సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని సభ్యులు ఆరోపించారు. అనంతరం ఎంపీపీ జూటూరు హేమ లత మాట్లాడుతూ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ,డాక్టర్ పార్వతమ్మ,ఇన్చార్జి ఈఓపిఆర్డి బాలన్న,వ్యవసాయ అధికారి జయలక్ష్మి,ఏపియం నాగార్జున, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న, ట్రాన్స్కో ఏఈ ఉలిగన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్, పంచాయతీ రాజ్ ఏఈ చౌలరెడ్డి, ఆర్ అండ్ బి ఏఈ అనీఫ్,వెటర్నరీ డాక్టర్ ప్రసన్న బాయ్,సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ నజీర్ అహ్మద్, మండలంలోని సర్పంచులు గోవిందరాజులు, నీలకంఠ, భీమన్న, సావిత్రమ్మ, మల్లమ్మ, వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు భీమలింగ, సుంకన్న, మల్లికార్జున, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి కుటుంబానికి అండగా

# నిలబడ్డ కావ్య కృష్ణారెడ్డి

**కావలి డిసెంబర్ 14 సీమకిరణం :** 18వ వార్డు వెంగళరావు నగర్ లో నివాసముండే వరలక్ష్మి గృహం అగ్నికి ఆహుతి అయిన సంగతి అందరికీ తెలిసిందే ఈ క్రమంలో వరలక్ష్మి






కుటుంబాన్ని పరామర్శిస్తూ పలువురు రాజకీయ పార్టీ నాయకులు ఆమెకు అండగా నిలబడ్డారు.గురువారం అగ్నికి ఆహుతి అయిన పూరిల్లును పరిశీలించి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి భరోసా ఇచ్చిన కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత కావ్య కృష్ణారెడ్డి. అనంతరం కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ18వ వార్డ్ జంగాల కాలనీలో మంగళవారం రాత్రి దీపం వెలిగించి గుడికి వెళ్లిన దుద్దు వరలక్ష్మి తిరిగి ఇంటికి వచ్చేసరికి దీపం అంటుకుని ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోవడం జరిగిందనీ. స్థానికుల సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు అని చెప్పారు.. సుమారు రెండు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని వరలక్ష్మి అమ్మకు వివరించిందని చెప్పారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించి వరలక్ష్మి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థికంగా తన వంతు సాయం అందజేశామ ని చెప్పారు. వరలక్ష్మి కుటుంబానికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

## అగ్నిబాధిత కుటుంబానికి...

# రెడ్ క్రాస్ చేయూత

**కావలి డిసెంబర్ 14 సీమకిరణం :** స్థానిక వెంగళరావు నగర్, జంగాలకాలనీలో ఇటీవల అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన దుద్దు వరలక్ష్మి కుటుంబానికి రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ తరపున తమవంతు సహాయం అందజేస్తామని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు. గురువారం రెడ్ క్రాస్ బృందం వరలక్ష్మి కుటుంబానికి రెడ్ క్రాస్ తక్షణ సహాయ సామాగ్రిని అందజేశారు. తాత్కాలిక నివాసం ఏర్పరుచుకోడానికి టార్పాలిన్ పట్ట, వంట పాత్రలు, హైజిన్ కిట్ తో కూడిన సహాయ సామాగ్రి జిల్లా రెడ్ క్రాస్ తరపున అందజేసినట్లు ఈ సందర్భంగా రవిప్రకాష్ తెలిపారు. వరలక్ష్మి పిల్లలకు అవసరమైన రెడీమేడ్ దుస్తులు, పుస్తకాలు






కూడా వెంటనే సమకూర్చుతామని అన్నారు. అంతేకాక తమ రెడ్ క్రాస్ మహిళా బృందం కూడా తమవంతు సహాయం అందజేస్తారని వివరించారు. విపత్తులు, ప్రమాదా బాధితులకు రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రవిప్రకాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, జిల్లా పాలకమండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, రెడ్ క్రాస్ ప్యాట్రన్ సభ్యులు మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కె రాజశేఖర్, కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు పల్లకి లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా..నంద్యాల బిజెపి అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం

### నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా అభిరుచి మధు...పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల డిసెంబర్ 14సీమకిరణం :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని ,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.నంద్యాలలో గవర్నమెంట్ ఆసుపత్రి ఎదుట నంద్యాల అసెంబ్లీ స్థాయి భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ను నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మదు,నంద్యాల జిల్లా ఇంఛార్జి రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి కార్యకర్తల చప్పట్ల మధ్య ఘనంగా ప్రారంభించారు.అంతకుముందు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షురాలు రాకతో ఊరేగింపు గా పార్టీ కార్యాలయం వరకు డప్పులు,తప్పెట్లు, పూల వర్షంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలకు ఈతకాయలు ఇచ్చి తాటికాయలు లాగేసుకున్న చందంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో రైతులు, యువత, మహిళలు, భిసి, ఎస్సీ , ఎస్టీ వర్గాలకు న్యాయం చేయలేని ప్రభుత్వం అని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువతకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో 10 వేల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు.యువత ఇంజనీరింగ్, మెడిసిన్ చదివి ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నరని అన్నారు.పరిశ్రమలు తేసుకొనిరారు.ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళడం వల్ల ఉపాధి లేక వలసపోతున్నారు అన్నారు.జిల్లాల్లో ఆరు మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తించారని,మండలాల్లో వున్న ప్రజలు కుటుంబ పోషణకు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు అని పేర్కొన్నారు.ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు.చదువు లేకపోయినా డబ్బు వున్నవారికి ఎంపి,ఎమ్మెల్యే, మినిస్టర్, సలహాదారులు వైసిపి పార్టీ లో వున్నారని పేర్కొన్నారు.



వరదల్లో ప్రజలు పండిన పంట నష్టపోతే వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దూరం నుంచే చేతులు ఊపుతూ,ఆసుపత్రిలో బాధితులతో నగుతు, సిగ్గు పడుతూ పరామర్శించడం సిగ్గుచేటన్నారు.ఉల్లిగడ్డ కు వుర్లగడ్డ కు తేడా తెలియని ఏకైక ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు చూశారని అన్నారు. నంద్యాలలో నేతలు 100 కోట్లు పెట్టీ గెలిచి 200 కోట్లు తినడం తప్పా ప్రజల కు చేసింది ఏమిలేదన్నారు. ప్రజలకు మంచిచేయలని నేతలకు లేదన్నారు.ప్రజలు బిజెపితో అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో బిజెపి లో యువరక్తం వురకలేస్తుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా బూత్ కమిటీలు,మోర్చా కమిటీలు వేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ బరిలో బిజెపి అభ్యర్థులు నిలబడతారు అన్నారు.37 మండలాల్లో 36 మండలాల్లో బూత్ , మొర్చా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు.ఒకొక్క బూత్ కమిటీలో 11 మంది సభ్యులను ఏర్పాటుచేసి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.నంద్యాల బిజెపి



అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా పార్టీ నియమించింది అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి గా పోటీలో ఉన్నానని అన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామని అన్నారు.ప్రజల పక్షాన పోరాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకొని వెళతానని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కశె ట్టీ కృష్ణ మూర్తి,చంద్రశేఖర్, మేడా మురళీధర్, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి, నిమ్మకాయల సుధాకర్, బ్రహ్మం,ముక్తియర్ బాషా, రాధాకృష్ణ, లక్ష్మి కాంతారెడ్డి,ఉపేంద్ర నాథ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీ లక్ష్మి,స్వాతి,చెన్నమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను..
# త్వరితగతిన పూర్తి చేయాలి

**గోదాముల నిర్మాణంలో కర్నూలు జిల్లా అగ్రగామి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి**

**కర్నూలు డిసెంబర్ 14సీమకిరణం :** రాష్ట్రంలో మూడో దశ రీ సర్వే కు సంబంధించి గ్రౌండ్ ట్రూత్, గ్రౌండ్ వాల్యుయేషన్ త్వరగా పూర్తి చేయాలని, ఫైనల్ ఆర్ ఓఆర్ సిద్ధం







చేయాలని , స్టోన్ ప్లాంటేషన్లు కూడా వెంటనే పూర్తి చేసే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ల తో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మరియు జిల్లా అధికారులు మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనులు నిమిత్తం ఇవ్వవలసిన భూములు అవార్డు పాస్ అయిన వెంటనే వారికి అప్పజెప్పాలని ఆదేశించినారు. ప్రభుత్వ గోదాముల నిర్మాణాలలో రాష్ట్రంలో కర్నూలు , పల్నాడు , నంద్యాల , అనంతపురం జిల్లా లు ముందు వరుసలో ఉన్నాయని అభినందించారు. ఈ విధంగా మిగతా జిల్లాలు కూడా చొరవ తీసుకోవాలని ఆదేశించినారు. 150 జన ఔషధీ కేంద్రాల ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గతవారం మాచంగ్ తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలు పూర్తిగా సేకరించాలని, నష్టపోయిన రైతులకు వెంటనే ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.జగనన్న పాల వెల్లువ స్కీమ్ కొరకు డిసిసిబి ద్వారా ఆధార్ కార్డు , మొబైల్ సౌకర్యం వినియోగించుకుని కేవలం అరగంటలో లోన్ ఇప్పించే చర్యలు త్వరలో చేపట్టనున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. ఈ మొబైల్ యాప్ ద్వారా పాడి పరిశ్రమకు విరివిగా లోన్లు ఇప్పించి పాల ఉత్పత్తి అభివృద్ధి కి కలెక్టర్లు కృషిచేయాలని ఆదేశించారు.ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (ప్రధానమంత్రి జన్ మాన్) పథకం ద్వారా ఆదివాసీలకు ఇల్లు నిర్మించు కార్యక్రమము అమలు అయ్యేలా చూడాలన్నారు.ప్రస్తుతము రెండవ దశ లో ఉన్న 4.18 లక్షల గృహాల ఇళ్లు ఫిబ్రవరి మొదటి వారానికి పూర్తి కావాలని , ఈ విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పూర్తి బాధ్యత వహించి ఇళ్ళ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు..వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం లో దేశంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉన్నదని , ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను అవసరమైన ప్రజలకు అందించే చర్యలు చేపట్టాలని తెలియజేశారు.నిర్మాణాలు పూర్తి చేసుకున్న వైయస్సార్ హెల్త్ క్లినిక్ , రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయ భవనాలు వెంటనే సంబంధించిన శాఖలకు అప్పజెప్పే చర్యలు చేపట్టాలని ఆదేశించినారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , డిఆర్ఓ మధుసూదన్ రావు , జిల్లా పరిషత్ సీఈవో , ఎస్ ఈ పంచాయతీరాజ్ , ఎస్ ఈ ఆర్ డ బ్ల్యూ ఎస్ , జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా పశుసంవర్ధక అధికారి , ఉద్యాన శాఖ అధికారి ,సర్వే అధికారులు , హౌసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏకంగా ఎస్సీ కార్పొరేషన్ నే
# బురిడీ కొట్టించిన మాయలోడు

**ఎస్సీగా నకిలీ ధ్రువీకరణ పత్రం పొంది**

**బీసీ సామాజిక వర్గమైనా ఎస్సీ కార్పొరేషన్‌లో రుణం**

**తాజాగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయానికి దరఖాస్తు**

**అనుమానంతో ఆరా తీసిన తుళ్లూరు పోలీసులు**

**ఎట్టకేలకు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ**

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 14 సీమకిరణం :** కొందరు ఉద్యోగుల్లోని బలహీనత అతనికి బలమైంది. లొసుగులను బ్లాక్ మెయిల్ చేస్తూ కొందరిని, డబ్బుతో మరికొందరిని బుట్టలో వేసుకుని తన పనులు చక్కబెట్టుసుకుంటూ వచ్చాడు. చివరకు తన కులాన్ని



మార్చేసి ఎస్సీగా నకిలీ ధ్రువీ కరణ పత్రం పొందిన ఆ మాయలోడు... ఏకంగా ఎస్సీ కార్పొరేషన్‌కే బురిడీ కొట్టించాడు, ఆలస్యంగా ఈ విషయాన్ని రాజధానిలోని ఉన్నతాధికారులు గుర్తించి చివాట్లు పెట్టడంతో జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌లో చలనం వచ్చింది. వివరాలు.

**దళితుల పథకాలపై కన్నేసి:-** దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ పలు పథకాలు అమలు చేస్తుండడంతో వాటిని అప్పనంగా కాజేయాలని అనంతపురంలోని నవోదయ కాలనీకి చెందిన పి.విజయ్‌బాబు భావించాడు, వాస్తవానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పథకాలేవీ వర్తించవు,దీంతో 2018-19లో తాను మాదిగ కులానికి చెందిన వాడిగా నకిలీ కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌డీసీ) కింద ఇన్నోవా వాహనాన్ని తీసుకున్నాడు, ఆ తర్వాత ఎస్సీలకు వర్తిస్తున్న పథకాలు అడపాదడపా కాజేస్తూ వచ్చాడు.

**బయటపడిందిలా:-** కొద్ది రోజుల క్రితం గుంటూరు జిల్లా తుళ్లూరు నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం విజయ్‌బాబు దరఖాస్తు చేసుకున్నాడు. ఆ దరఖాస్తును పరిశీలించిన అధికారులు ఏ జిల్లాకు చెందిన వారని ఆరా తీశారు. దీంతో తాను మాదిగ కులానికి చెందిన వాడినని, తనకు గతంలో ప్రభుత్వం ఇన్నోవా కారు కూడా మంజూరు చేసిందని చెప్పాడు. ఆ సమయంలో అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన అధికారులు వివరాలు సేకరించుకుని పంపేశారు. అనంతరం తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు వేగవంతమైంది. ఎస్సీ కార్పొరేషన్‌ను బురిడీ కొట్టించిన విజయ్‌బాబు... బుడ్డప్పనగర్‌లోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో చదువుకున్నట్లు నిర్ధారించుకున్నారు. కాగా, మొత్తం నేరం అనంతపురంలో ముడిపడి ఉండడంతో కేసును జిల్లా పోలీసులకు రెఫర్ చేశారు. విజయ్‌బాబు ఎస్సీ కాదని, బీసీగా నిర్ధారణ అయిన తర్వాత అనంతపురం ఎస్సీ కార్పొరేషన్ అధికారులపై ప్రధాన కార్యాలయ అధికారులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విచారణ చేపట్టకుండా ఎస్సీలకు చేకూరాల్సిన లబ్ధిని బీసీలకు ఎలా కట్టబెట్టారంటూ నిలదీశారు. దీంతో ఆగమేఘాలపై సోమవారం రాత్రి 9 గంటలకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య చేరుకుని విజయ్‌బాబు చేసిన మోసంపై సీఐ రెడ్డప్పకు ఫిర్యాదు చేశారు.

## పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా మెలగండి...
# ప్రొఫెషనల్ గా వ్యవహరించండి

**అనంత జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్**

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 14 సీమకిరణం**

అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లాలోని సి.ఐ, ఆపైస్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పోలీసు స్టేషన్ల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై సమీక్ష చేశారు.గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన ముగించి కోర్టుల్లో నంబర్లు తీసుకోవాలి,గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలుండాలి. కేసులు వీగిపోకూడదు,నిందితులకు శిక్ష... బాధితులకు న్యాయం జరగాలంటే...నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్ధేశం చేశారు.చీటింగ్ కేసులు, దొంగతనాల కేసుల ఛేదింపునకు కృషి చేయాలి,ఎన్ బి డబ్ల్యులు పక్కాగా అమలు చేయాలి,రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వేయండి. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించండి,జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హోదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం, విధులు సమర్థవంతంగా నిర్వర్తిద్దాం,ఫ్యాక్షన్ ప్రభావిత మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలి,ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి, బీట్స్ రీ ఆర్గనైజ్ చేయాలి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఆపాలి,



ఇసుక, అక్రమ మద్యంకు తావుండకూడదు, డాబాల్లో మద్యం తాగేందుకు అనుమతి ఇవ్వొద్దు, గంజాయిపై నిఘా ఉంచాలి, ఎక్కడా విక్రయాలు జరుగకూడదు. పొరుగు రాష్ట్రం నుండీ వచ్చే అక్రమ పెట్రోల్ అమ్మకాలు నియంత్రించాలి,జిల్లాలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులకు తావుండకూడదు, కింది స్థాయి మట్కా బీటర్ నుండీ నిర్వాహకుల వరకు ఎవర్నీ వదలొద్దు,పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను పక్కాగా వినాలి. చట్ట పరిధిలో న్యాయం చేయాలి,సామాన్య ప్రజల సమస్యలు,బాధలను సులువుగా తీసుకోవద్దు, ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోండి,స్పందన పిటీషన్ లపై ప్రాపర్ గా నిర్ధేశిత గడువులోగా చర్యలు తీసుకోవాలి,రోడ్డు ప్రమాదాలు, మహిళా సమస్యలు, అఘాయిత్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వీటి




నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి,బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్, చైల్డ్ డ్రాపవుట్స్ పై మహిళా పోలీసులు దృష్టి పెట్టి నిరోధక చర్యలకు సహకరించాలి,ఈ సమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎస్పీలు ఆంథోనప్ప, సీఎం గంగయ్య, యు.నరసింగప్ప, బి.వి.శివారెడ్డి, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు పరిపాలనాధికారి శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, డిపిఓ సిబ్బంది, పాల్గొన్నారు.

# 23,24 న జిల్లా రచయితల మహాసభలు

**ఆచార్య మూల మల్లికార్జు నరెడ్డి**


**కడప ఎడ్యుకేషన్ డిసెంబర్ 13సీమకిరణం:** ఈనెల 23 , 24 తేదీల్లో కడప నగరంలోని జిల్లా పరిషత్ సభాభవనంలో జరుగు తున్న వైఎస్ఆర్ జిల్లా రచయితల మహాసభలకు విద్యాశాఖ అధికా రిని ఆహ్వా నించడం జరిగిందని ఆ సం ఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జు నరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని ప్రాథమి క , ప్రాథమి కోన్నత పాఠశాలల్లో



ఉన్న తెలుగు ఉపాధ్యాయులం దరిని 23 , 24 తేదీల్లో తప్పనిసరిగా హాజర య్యే విధంగా ఆదేశించి 23వ తేదీ శనివారం వారికి ఓ.డి మంజూరు చేయవలసిందిగా ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి అధికార భాష సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య లు కోరారు.డీఈవో స్పందిస్తూ తమ పరిధిలో ఉన్న తెలుగు ఉపాధ్యా యులు అందరూ ఆ సభలకు హాజరయ్యేలా ఆదేశా లు జారీ చేస్తామన్నారు.ఈ సభలకు హాజరైన ఉపాధ్యాయు లందరికీ జిల్లా మహా సభలకు హాజరైనట్లుగా దృవీకరణ పత్రం ఇవ్వబడు తుందన్నారు.

# సోమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**భద్రాద్రి కొత్తగూడెం/సుజాతానగర్ డిసెంబర్ 14 సీమకిరణం** మండల కేంద్రంలోని ఉత్తర వాహిని తీరమున వేంచేసియున్న స్వయంభు శ్రీ సోమేశ్వర స్వామి (శివాలయం) ఆలయంనందు కార్తిక మాసం పురస్కరించుకొని దేవాలయ హుండీ లెక్కింపు జరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్ ఇఓ హరి చంద్రశేఖర్ ఆలయ కమిటీ చైర్మన్ అన్న పురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలోహుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది మొత్తం విరాళం ఒక లక్ష ఆరువేల తొమ్మిది వందల రూపాయలు (10,6920) రూపాయలు హుండీలో విరాల రూపంలో వచ్చాయి అనంతరం కార్తీక మాసం పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం





నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ ఆలయ కమిటీ డైరెక్టర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తచెరువు డిసెంబర్ 12 సీమకిరణం:** మండలంలో తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పనిదినాల విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 3 వ రోజు గురువారం కొత్తచెరువు లో



నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా వారు నిరసన తెలిపి మాట్లాడుతూ ఉద్యోగులకు గ్రూపు బీమా, గ్రాట్యుటీ బీమాను రూ.ఐదు లక్షలకు పెంచాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు ఇస్తూ ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి లీడర్స్, చేపట్టిన, సమస్యలు ఉద్యోగులు, చేపట్టిన సమ్మెలో ఉద్యోగులు డి .గోవిందప్ప,పి. మొదిన్ సాబ్,అల్లబకష్, జనార్ధన్, నాగరాజు, రెడ్డెప్పా, మౌలాలి, దస్తగిరి సాబ్ , సర్ఫుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు అండగా మాజీ మంత్రి పల్లె

**టిడిపి పార్టీ ఆశా వర్కర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది**

**ఆశ వర్కర్స్ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి**

**పుట్టపర్తి డిసెంబర్ 14 సీమకిరణం:** పట్టణంలోని ఆశా వర్కర్ల 36 గంటల నిరవధిక సమ్మెలో భాగంగా ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన ఆశా వర్కర్ల 36 గంటల ధర్నా మరియు వంటావార్పు కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు తెలి పిన మాజీమంత్రి పల్లె. అనంతరం పల్లె మాట్లా డుతూ. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందని రాష్ట్రంలో ఏ ఒక్కరూ సుభిక్షంగా







లేరు అని నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెంచేసిచాలీచాలని జీతాలు ఇస్తుంటే నాకు ఎంతో బాధగా ఉందని మహిళలు ఏనాడు ఇంత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసన చేపట్టలేదని. తెలుగుదేశం ప్రభుత్వం మహిళల అభ్యున్నతకై పాటుపడింది తప్ప ఇలా నిరంకుశంగా వ్యవహరించలేదని. ఆశా వర్కర్ల న్యాయమైన కోరికలు తక్షణమే అమలుచేయాలన్నారు.అర్హత ఉన్న వారికి రాజకీయ జోక్యం లేకుండా పదోన్నతులు కల్పించాలన్నారు. పదవి విరమణ సమయంలో రావాల్సిన బెనిఫిట్స్ తో పాటు అదనంగా 5 లక్షలను అందచేయాలన్నారు. విధినిర్వహణలో మృతి చెందితే వారికుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె తో పాటు ఆశ వర్కర్లకు మద్దతుగా వామపక్షాల నాయకులు మరియు టిడిపి జనసేన ముఖ్య నాయకులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సభ్యులకు
# మద్దతు తెలిపిన సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి డిసెంబర్ 14 సీమకిరణం:** పుట్టపర్తి నియోజకవర్గం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆఫీస్ ఎదుట సిపిఐ సిపిఎం జనసేన తెలుగుదేశం పార్టీ వామపక్ష నాయకులు చేస్తున్నటువంటి కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా గురువారం నాడు ఆయన మాట్లాడుతూ సమ్మె డిమాండ్లను అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి గ్రాట్యూటీ అమలు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిరవధికంగా జరిగిన సమ్మెకు మద్దతుగా అన్ని పార్టీలు అలాగే గర్భవతులు బాలింతలు సున్న నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు అనేక సేవలందిస్తున్న తరుణంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించక పోవడం చాలా బాధాకరమైన విషయమని అలాగే నిరంతరం నిత్యవసర సరుకులు ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఆర్టీసీ రైల్వే ధరలు పెరుగుతూ ఉన్నాయేగాని వారికి





వేతనాలు మాత్రం పెరగలేదని అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని అంతేకాకుండా అంగన్వాడి సెంటర్లు నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమని 2022లో నే సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని తీర్పునిచ్చిందని కానీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యుటీ అమలు చేయడం లేదని రిటైర్డ్ అయిన సందర్భంలో నామినేల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలకు కుటుంబాలను లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే మొదలగు తదితరల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అలా అమలు చేయని పక్ష్యాన తెలుగు దేశం పార్టీ వారికి తోడుగా ఉండి వారికోసం పోరాడుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ సభా అధ్యక్షులు వెంకటేష్,సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ భాయ్,నియోజకవర్గ జనసేన నాయకులు అబ్దుల్ ఆబు,జనసేన రాము,సీపీఐ అంజి తదితర సిపిఐ సిపిఎం జనసేన వామపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నాటక అక్రమ మద్యం ధ్వంసం

**ఆలూరు డిసెంబర్ 14 సీమకిరణం :** నియోజకవర్గకేంద్రమైన ఆలూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టుబడ్డ కర్ణాటక మద్యం ను పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



అద్వర్యంలో గురువారం ధ్వంసం చేశారు. ఆలూరు ఎస్సై ఓబులేసు తెలిపిన వివరాల మేరకు పోలీసుల దాడుల్లో పట్టుబడిన 8 బాక్సుల టెట్రా కర్ణాటక మద్యం అలాగే నాటుసారా ను ఆలూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్సై తిరుపాల్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ జానీ వాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**జనసేన పత్తికొండ నియోజకవర్గ సమన్వయ బాద్యుడు సిజి రాజశేఖర్**

**పత్తికొండ డిసెంబర్ 14సీమకిరణం :** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు మూడవ రోజున జనసేన పార్టీ సంఘీభావం తెలియజేసింది. ఈ కార్యక్రమానికి



జనసేన నియోజవర్గ సమన్వయ బాధ్యుడు సిజి రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీని మన రాష్ట్రంలోనూ అమలు చేయాలి.మినీ సెంటర్లన్నిం టినీ మెయిన్ సెంటర్లుగా మార్చాలి,మినీ వర్క ర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి.రిటైర్మెంట్ బెనిఫిట్ను రూ.5 లక్షలకు పెంచాలి.హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించాలి. రాజకీయ జోక్యం అరికట్టాలి. ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరా లకి పెంచాలి. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కుటుంబంలో ఒక రికి ఉద్యోగం ఇవ్వాలి. రూ.10 లక్షల బీమా అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయస్సు ఏళ్లకు పెంచాలి. వేత నంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం పెంచాలి. ఆరు నెలల నుంచి పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టీఏ బిల్లులు, ఇతర బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎఫ్ ఆర్ఎస్ ను రద్దు చేయాలి. మూడు యాప్లను రద్దు చేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలని డిమాండ్ చేసారు. ఈ డిమాండ్ లపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటికీ పరిస్కారం చూపాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేసారు. అంగన్వాడీల ప్రతీ సమస్యను పవన్ కళ్యాణ్ కు తెలియజేసి, ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించుకొనేలా, లేదా మరో మూడు నెలలలో జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వంలో సముచితమైన నిర్ణయం తీసుకొని, చక్కని పరిష్కారం చూపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ బీటీ గోవిందు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహ యాదవ్, శ్రీనివాసులు, అలాగే జనసేన పార్టీ నాయకులు, ఎర్రిస్వామి, చాంద్ బాషా, వడ్డే వీరేష్ ,సురేష్ ,అశోక్ కుమార్, రాముడు, వెంకటేష్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన చాంబర్ లోకి మంత్రి పొంగులేటి

**శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 14 సీమకిరణం :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్ లోకి పదవిభాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యాక్షులు ఎండి కరీం పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సైదుబాబు, సత్తార్, బొల్లం.ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగాన్ వాడి కార్మికుల వినుత్న నిరసన

**చిలమత్తూరు డిసెంబర్14సీమకిరణం:** మండల కేంద్రం లోని స్థానిక తహశీల్దారు అఫీసు ముందర సిఐటియు, సిపిఐ పార్టీ ల అధ్వర్యంలో మొకాలతో నిల్చుకొని నిరసన



తెలియజేశారు ఈ సంధర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడుతూ అంగన్ వాడి కార్మికులకు ముఖ్య మంత్రి వైస్ జగన్ రెడ్డి,తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఏపీ అంగన్వాడీ టీచర్లకుఇస్తాను అని,పదోన్నతులు విధి నిర్వహణలో చనిపోతే కారుణ్య నియామకాలు హెల్త్ కార్డులు సంక్షేమ పథకాల కొనసాగింపు మౌలిక సదుపాయాల కల్పన కొత్త అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం



గ్రాట్యుటీ ముఖ్య మంత్రి హామీ ఇచ్చారని,తక్షణవే వాటిని అమలు చేయాలనీ, దర్న లో పాల్గొన్న అగన్వాడి బాద్యుల సెంటర్ల దగ్గర అధికారులు బిగాలు పగలగోడుతున్నారు, ఇది తెలిసిన చిలమత్తూరు మండల కేంద్రం లో ఉన్న సెంటర్ లో విషయన్ని తెలియగా అ సెంటర్ భాద్యులు పార్వతీమ్మ తో ఒత్తిడి చేయగా శిభిరం వద్ద కుప్పకులిపోయింది, వెంటనే అక్కడ ఉన్న తోటి కార్మికులు ప్రభుత్వ అసుపత్రి తరలించారు, కార్మికులను తీవ్ర ఓత్తిడి చెస్తున్నరు, కార్మికులను బయబ్రంతులకు గురిచేయడం మంచిది కాదన్నరు, ఈ కార్యక్రమం సిఐటియు మండల నాయకులు లక్ష్మి నారయణ , రామ చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ , అంగాన్ వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శోభమ్మ, రమా తోలసి, వనజ, టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులందరికీ ఒక ఎకరాకు.. రూ.30,000 నష్ట పరిహారం అందించాలి

**పెనుకొండ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి**

**పెనుకొండ డిసెంబర్ 14 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ బి కే పార్థసారథి పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరుస పంటనష్టాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నారు. పలు కారణాల వల్ల పంటలు నష్టపోయిన వారికి పంటలబీమా లేదా ఇన్పుట్ సబ్సిడీ సక్రమంగా అందడం లేదు. గత ఖరీఫ్లో సుమారు 4 లక్షల ఎకరాల్లో వేరుశనగ రైతులు పంటలు నష్టపోయారు. చాలామంది పేర్లు పరిహారం జాబితాలో లేవు, ఉన్నా బీమా కింద ఎకరానికి నాలుగువేల లోపే సహాయం రావడం దురదృష్టకరం, అరటి, దానిమ్మ లాంటి ఉద్యాన పంటల రైతులకు మొండి చెయ్యి చూపారు. టమోటా రైతుకిస్తున్న పరిహారం ఒక్కరోజు కూలీ డబ్బులకన్నా తక్కువ ఉండటం గమనార్హం, ఇలాంటి అరకొర సహాయాలు బాధిత రైతులకు ఏమాత్రం ఊరట నివ్వవు,అందువల్ల జిల్లా వ్యాప్తంగా బీమా పరిహారంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది, కొందరు రోడ్లపైకి వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తే వారిపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారు. ఇంతటి దుర్మార్గాన్ని మునుపెన్నడూ చూడలేదు, 2022 ఖరీఫ్లో జిల్లా వ్యాప్తంగా రూ. 1500 కోట్లకు పైగా పంట నష్టం సంభవించింది, కానీ అన్ని పంటలకు రూ. 211.80 కోట్లు మాత్రమే మంజూరైంది, అందులో వేరుశనగ రైతులకు అత్యల్పంగా రూ. 65.60 కోట్లు కేటాయించారు. పెద్దయెత్తున పంటలు నష్టపోయిన రైతులకు కంటి తుడుపుగా పరిహారమిచ్చి చేతులు దులుపుకోవాలనుకోవడం అత్యంత బాధ్యతా రాహిత్యం, తెలుగుదేశం హయాంలో 2016 ఖరీఫ్లో పంటలు నష్టపోయిన ఉమ్మడి అనంతపురము జిల్లా రైతులకు రూ. 1471.41 కోట్లు సాయమందించి ఆదుకున్నాము, అందులో ఇన్పుట్ సబ్సిడీ రూపంలోనే రూ. 1032.43 కోట్లు ఇచ్చిన ఆదుకున్న ఘనత ఆనాటి సీఎం చంద్రబాబుకే దక్కుతుంది, జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతిఏటా ఏదో ఒక రూపంలో పంటలు నష్టపోతున్నా, తగిన సహాయం మాత్రం అందడం లేదు, గడచిన నాలుగేళ్ళలో అనంతపురము జిల్లా రైతులకు పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ కింద అందిన మొత్తం రూ. 1089.68 కోట్లు, అందులో ఇన్పుట్ సబ్సిడీ రూపంలో నాలుగేళ్ళలో కేవలం రూ. 111.63 కోట్లు ఇచ్చారు. నష్టం కొండంత అయితే సాయం గోరంతలా ఉంది, వైసిపి సర్కారు వ్యవహారం ఇంత తక్కువ సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సీఎం జగన్కే చెల్లుతుంది,బిందు సేద్యంలో టిడిపి ప్రభుత్వం దేశంలోనే అనంతపురము



జిల్లాను అగ్రభాగాన నిలిపితే, వైసిపి పాలనలో అది పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. జగన్ హయాంలో తొలి మూడేళ్లు డ్రిప్ సబ్సిడీ పథకాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఫలితంగా వేలాది మంది రైతులు సొంతంగా డ్రిప్ ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది, 2023-24 సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 12500 హెక్టార్లకు రాయితీ డ్రిప్ అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే వివిధ రైతుభరోసా కేంద్రాల్లో 42889 హెక్టార్లకు డ్రిప్ పరికరాల కోసం 31023 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు. అందులో కేవలం 1814 మంది రైతులకు చెందిన 2194 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటుకు మాత్రమే అధికారులు ఆమోదం తెలుపడం అన్యాయం, ఈ లెక్కన అర్హులందరికీ రాయితీ ఇవ్వడానికి ఎన్ని దశాబ్దాల కాలం పడుతుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి, చంద్రబాబు హయాంలో అర్హులైన వారికి వారం లోపు డ్రిప్ పరికరాలను నేరుగా వారి పొలాలకు చేర్చాము,ఉమ్మడి జిల్లాలో వేరుశెనగ రైతులు వరుస పంట నష్టాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం రైతు పంటలు పెట్టడం, వర్షాలు లేక ఎండిపోవడం పరిపాటిగా మారింది. వర్షాలు సక్రమంగా కురవక పంట పెట్టుబడుల రూపంలోనే ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 1500కోట్ల మేర రైతులు నష్టపోయారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాల్లో వేరుశెనగ సాగయ్యేదన్నారు. విభజిత అనంతపురం జిల్లాలో వేరుశెనగ సాధారణ విస్తీర్ణం 5.77 లక్షల ఎకరాలైతే ఈ ఏడాది ఖరీఫ్ లో 3.05 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగు చేస్తున్నారు.శ్రీ సత్యసాయి జిల్లాలో సగం విస్తీర్ణంలోనే పంటలను సాగుచేశారన్నారు. ప్రతి సంవత్సరం వేరుశెనగ విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది,ప్రభుత్వ సహాయం లేక రైతులు పంటను పండించలేమని ఆందోళన చెందుతున్నారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి వైసీపీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కనీస శ్రద్ధ చూపడం లేదు, పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోంది,2018లో ఖరీఫ్ లో పంటలు నష్టపోతే ఇంతవరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించలేదు. ప్రతి ఏటా పంట నష్టాలతో ఆర్థికంగా చితికిపోతుంటే, వైసీపీ ఎమ్మెల్యేలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు, కనీసం ఎండిపోయిన వేరుశెనగ పంటను కూడా ప్రజాప్రతినిధులు పరిశీలించపోవడం బాధ్యతారాహిత్యమని రైతులు వాపోతున్నారు. జిల్లలో వర్షాధారంగా అత్యధిక పంటలు సాగుచేస్తున్నారు.వేరుసెన , కంది, మొక్కజొన్న, పంటలు అధిక విస్తీర్ణంలో సాగు చేసారు. వేరుసెనగ 2.05 లక్షల హెక్టర్లకు గాను 64978 హెక్టర్లలో సాగు అయ్యింది, కంది, పత్తి, మొక్కజొన్న, రాగి తదితర పంటలు వర్షాధారంగానే సాగు చేసారు. వేరుసెనగ పంట ఎండిపోయి తీవ్రంగా నష్టపోయి రైతులు అప్పుల ఉబిలో చిక్కుకొన్నారు. మొక్కజొన్న, పత్తి పంటలు చేనులోనే ఎందడిపోగా, చాలా చోట్ల వదిలివేసారు. జిల్లాలో 32 మండలాలు ఉండగా, 21 మండలాలకే జాబితాలో చోటు దక్కింది, పాక్షిక కరువు ప్రాంతాలుగా 14 మండలాలను ప్రకటించారు. అట ఖరీఫ్ లో సాగు చేసిన వేరుసెనగ పంట తీవ్రంగా దెబ్బతిన్న 18 మండలాలకు భీమా వర్తించలేదు,శ్రీ సత్యసాయి జిల్లలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, ప్రకృతి వైపరీత్యాలతో జిల్లా రైతాంగం ఎక్కువగా నష్టపోయింది, తక్షణమే పంటలకు ఎకరాకు రూ.30,000 నష్టపరిహారం ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ తరపున జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి డిమాండ్ చేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**పత్తికొండ డిసెంబర్ 14సీమకిరణం :** పట్టణంలోని హొసూర్ రహదారిలో ఉన్న రూరల్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్టిడిఎస్) వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులకు



అన్నదానం నిర్వహించారు.పత్తికొండ యువ స్పందన సొసైటీ సెక్రటరీ, అడ్వకేట్ ఉప్పర నాగరాజు కుమార్తె ఉప్పర మిథాక్షి సాగర్ మొదటి జన్మదినం సందర్భంగా వృద్ధుల



నడుమ జన్మదిన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా కూతురు మిథాక్షి సాగర్ మొదటి జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజు సతీమణి నాగమణి, కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమం సిబ్బంది రంగమ్మ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాంకు భారీ సన్మాన సభ



**భద్రాద్రికొత్తగూడెం డిసెంబర్ 14 సీమకిరణం** భద్రాద్రి కొత్తగూడం జిల్లా ఈ నెల 16 తేది న దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామం లో తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ రథ సారధి, తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం కీ భారీ సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి అజయ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోనుగోటి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కెసిఆర్ నియంత పాలన నుండి విముక్తి కలిగే లా ప్రజలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి నిస్వార్థ రాజకీయం నడిపిన కోదండరాం సార్ ప్రభుత్వం లో కీలక పదవి ఇచ్చి గౌరవించాలని తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమం మరియు బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమం మేధావులు ఉద్యమ నాయకులు హాజరవుతున్నారని, సన్మాన కార్యక్రమం మరియు బహిరంగ సభకు ముందుగా తెలంగాణ నిరుద్యోగ విద్యార్థి యువతతో ర్యాలీ, గిరిజన కోయ గోండు కళాకారులతో నిత్య ప్రదర్శన నిర్వహించబోతున్నట్లు తెలిపారు. దొరల గడీల పాలన నుండి యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని విముక్తి చేయడంలో తన శక్తి వంచన లేకుండా కృషిచేసి తెలంగాణ విద్యార్థి అమరుల ఆశయ సాధన కోసం అడుగులు వేస్తున్న కోదండరాం గారికి యావత్తు తెలంగాణ ప్రజానీకం అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని కావున ఈ యొక్క కార్యక్రమానికి భారీ ఎత్తున తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువత మలిదశ తొలిదశ ఉద్యమకారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆక్రమణలు బయటపెట్టినందుకు మా మీద నిందలు వేస్తున్నారు

**13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల**

**భద్రాద్రికొత్తగూడె డిసెంబర్ 14 సీమకిరణం :** కొత్తగూడెం మున్సిపాలిటీ 13వ వార్డ్ లో ఖాళీ స్థలం కనపడితే కొంతమంది ఏ కాగితాలు లేకుండానే రూములు కట్టి ఆన్లైన్ లో ఇంటి నంబర్లు తీసుకుంటు కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తుంటే అటు మున్సిపాలిటీ, ఇటు రెవిన్యూ వారికి తెలియచేసినందుకు స్థానిక కౌన్సిలర్ అయిన నాపై, నా భర్తపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్థానిక వార్డ్ కౌన్సిలర్ వనచర్ల విమల ఆరోపించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు బర్మాకాంప్ పాత బిల్డింగ్ ఆఫీస్ అంగన్వాడీ సెంటర్ దగ్గర ప్రభుత్వం భూమి 500గజాలు స్థలం ఆక్రమణకు గురవుతుంటే స్థానిక కౌన్సిలర్ గా భాద్యతతో మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేసానని, ఇల్లు లేనప్పటికి నెంబర్ లు తీసుకుంటే కమీషనర్ కు మళ్ళీ పిర్యాదు చేసి ఇంటి నంబర్లు తీయించటం జరిగిందన్నారు. ఆ స్థలంలొ ఓపెన్ జీమ్, పార్క్ సాంక్షన్ చేయిస్తే టెండర్ వచ్చిన కాంట్రాక్టర్ ని కూడ కొట్టటం జరిగిందని మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులొ నడుస్తుం దన్నారు. సిఎంపిఫ్ ఆఫీస్ వెనక భాగంలొ ఎప్పటి నుండో ఉన్న గవర్నమెంట్ బోర్డు తీసేసి ఒకరు 380గజాలు స్థలాన్ని ఆక్రమిస్తుంటే తానే తహసీల్దార్ కు ఫిర్యాదు చేసి ఆ ఇంటి నెంబర్ ని తీయించి ఆ స్థలాన్ని ప్రభుత్వ పరం చేసినట్టు తెలిపారు. సింగరేణి సరేండర్ చేసిన 3వేల గజాల స్థలంలొ సుబ్బయ్య నగర్ లొ ఉండే గొల్లపల్లి దయానంద్ తమ్ముడు రెండు ఇళ్లు, కూతురు 300గజాలు, కొడుకు 1500గజాలు, దయా నంద్ 1500గజాలు, రెండు సిం గరేణి ఇల్లులు ఆక్రమించుకున్నారన్నారు. సింగరేణి ఈ స్థలాన్ని దయానంద్ కుటుంబానికి సరేండర్ చేసినట్టు ఎటువంటి కాగితాలు లేనప్పటికి ప్రభుత్వ స్థలాన్ని తమ భూమి అంటున్నారని, దయానంద్ తదితరుల ఆక్రమణలో ఉన్న సింగరేణి ప్రభుత్వానికి సరేండర్ చేసిన ఈ స్థలాన్ని 13 వార్డు బర్మాకాంప్ లొని అర్హులైన పేదవారికి ఇవ్వాలని ఆమె



జిల్లా కలెక్టర్ ను కోరారు. సింగరేణి మాజీ ఉద్యోగి అరుణోదయం పిల్లలు సింగరేణి సరేండర్ భూమిలో 500 గజాల స్థలంలొ ఇల్లు, కూతురికి ఒక ఇల్లు, తిరిగి వీరి ఇంటి వెనక 1500 గజాల స్థలంలొ చిన్న చిన్న ఇళ్లు కట్టి వాటికీ ఆన్లైన్లో ఇంటి నంబర్స్ తీసుకుని ఏ కాగితాలు లేకుండ గవర్నమెంట్ వారు ఫెన్సింగ్ వేసిన స్థలంలొ ఇళ్లు కట్టి తిరిగి మా మీద నిందలు వేస్తె అబద్దం నిజం కాదు కదా అన్నారు.

**ఆక్రమణలను అడ్డుకోరా...?**

గతంలో ఈ స్థలం 14వార్డు పరిధిలో ఉండగా నలుగురు కౌన్సిలర్స్ పాలనలో బయటకు రాని ఈ కబ్జాలు, ఇంటి నంబర్స్, మహిళా కౌన్సిలర్ గా తాను గెలిచినప్పుడు రావడం గౌరవించాల్సిన విషయమన్నారు. ప్రభుత్వ స్థలం అని ఆర్డీఓ, తహసీల్దార్ పంచనామా చేసి ఫెన్సింగ్ వేసిన స్థలంలో కొందరు దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఇళ్ళు నిర్మిస్తుంటే తహసీల్దార్ ఎం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# అంగన్వాడీలకిచ్చిన హామీలు అమలు చేయాలి

**జనసేన నేత దాసరి రవిశంకర్**

**కడప డిసెంబర్ 14సీమకిరణం:** ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెకు జనసేన పార్టీ మద్దతు తెలిపింది. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేంపల్లె, వేముల, చక్రాయ పేటకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం స్థానిక వేంపల్లె లో ఉన్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్)కార్యాల యం వద్ద ఏఐటీయూసీ ఆద్వర్యం లో ధర్నా జరిగింది దీనికి జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ తన సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి పోషకాహా రాన్ని అందించడానికి పిల్లల సమగ్ర అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నా రని చెప్పారు దీన్ని మరింత బలోపేతం చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభు త్వం హామీలు ఇవ్వడం తప్ప వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పక్క రాష్ట్రంలో కంటే రూ 1000/లు పెంచుతామని చెప్పి ఇప్పుడు పట్టించుకో లేదని దుయ్యబట్టారు పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా కార్యకర్తలకు మాత్రం వేతనాలు పెంచడం లేదని మండిపడ్డారు తక్షణమే అంగన్వాడీలకు రూ 11500/–లు నుండి రూ 26000/–లు వరకు పెంచి గ్రాడ్యుటీ,పదవీ విరమణ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అదే విధంగా హెల్పర్స్ కు రూ 15000/లు పెంచాలని అన్నారు ఈ ధర్నా లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్ శాంతయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ప్రభావతి , సరస్వతి,శైలు, శాంతకుమారి, శ్రావణి, లలిత, విజయ తదితరులు పాల్గొన్నారు.




# పోస్టర్ ఆవిష్కరించిన మేయర్

**కడప సిటి డిసెంబర్ 14సీమకిరణం:** వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్లి మరలా 2024 లో జగనన్న ను ముఖ్యమంత్రి గా చేసుకోవాలనే దృఢ సంకల్పం తో ఎయిమ్ 2024 అగెయిన్ వైఎస్సార్ సీపీ చైతల్య,పల్లెకొండు సంపత్ కుమార్, ఆధ్వర్యంలో పది మంది తో కూడిన టీం ఏర్పాటు చేశారు ఇందుకు సంబందించిన పోస్టర్ లు ఆ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు, మేయర్ కే సురేష్ బాబు ఆవిష్క రించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, ప్రచార నిమిత్తం పార్టీపై అభిమా నంతో, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించా లన్న ధ్యేయంతో టీం ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు .ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలలో తొంభై తొమ్మిది శాతానికి పైగా నెరవేర్చిన ఘనత జగన్ కు దక్కు తుందన్నారు సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల హృదయాలలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు రాంలక్ష్మణ్ రెడ్డి, కిరణ్, నాయకులు .షఫీవుళ్ళ, షబ్బీర్, నిశాంత్, మెరిన్, అజయ్ లు పాల్గొన్నారు.



# 16 కేసులలో పట్టుబడ్డ మద్యం ను ధ్వంసం



**మంత్రాలయం డిసెంబర్ 14 సీమకిరణం :** కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధ వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టుబడ్డ మద్యం ను ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య అద్వర్యంలో గురువారం ధ్వంసం చేయించారు. మాధవరం ఎస్సై కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం 16 ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ కర్నాటక మద్యం ను 2496 టెట్రా ప్యాకెట్లను మాధవరం చెక్ పోస్టు వద్ద ధ్వంసం చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, మంత్రాలయం సిఐ.కె శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, మాధవరం ఎస్సై కిరణ్, పోలీసులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీసవేతనం 26వేలు చెల్లించాలి

**36గంటల ధర్నాలో ఆశాల డిమాండ్**

**ఆన్ లైన్ పనిభారాన్ని తగ్గించాలని నినాదాలు**

**కాకినాడ రూరల్ డిసెంబర్ /14సీమకిరణం :** కాకినాడ కలక్టరేట్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 36 గంటలపాటు కలెక్టరేట్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి ప్రారంభించి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ధరలు 500% పెరిగాయని జీతాలు మాత్రం పెరగలేదని విమర్శించారు. అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అందుకు జగన్ వేసే అదనపు పన్నులే కారణమని తెలిపారు. ప్రాణాలకు తెగించి కోవిడ్ కాలంలో పనిచేసిన ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం శ్రమదోపిడి చేస్తుందని తక్షణం ప్రతి ఆశా కార్యకర్తకు 26,000 కనీస వేతనం అమలు చేయాలని 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ పేరుతో వేధింపులు ఆపి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి చంద్రమళ్ల పద్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఆశాలను పరిగణించి సంక్షేమ పథకాలనుండి దూరంపెడుతూ వేతనాలు చెల్లించేటప్పుడు ఆశాలను గౌరవవేతనం పేరుతో పీఆర్సీ అమలుకాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణం ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఆర్సీ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి అమలుచేయాలని చనిపోయిన ఆశా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు ఆశలకు వర్తింపచేయలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా శిబిరానికి టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమల శెట్టి నాగేశ్వరరావు, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏచూరి శ్రీనివాస్ మద్దతు తెలుపుతూ మాట్లాడారు. రాయుడు రమేష్, చివుకుల వెంకటరావు, వెంకన్న, స్వామి, రాయుడు నాగలక్ష్మి, మడికి లక్ష్మి, ముప్పిడి ఆశాజ్యోతి, భారతి, అంకాడి పద్మావతి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి తదితర ఆశా నాయకత్వం పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి ని కలిసిన డాక్టర్ చందా సంతోష్ కుమార్

**పినపాక /మణుగూరు డిసెంబర్ 14 సీమకిరణం :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం & సమాచార శాఖ మంత్రి గా పదవీ భాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని పినపాక నియోజక వర్గం లోని పినపాక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ పిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ గురువారం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తన చాంబర్లో కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ చంద్ర సంతోష్ కుమార్ వెంట తాళ్లూరి చక్రవర్తి , మైనార్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, యువజన నాయకుడు కొమ్ము నాగేంద్ర ఉన్నారు. తదనంతరం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలుసుకొని శుభాకంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# నెహ్రూ కప్ ఏర్పాట్లు ప్రారంభం


**భద్రాచలం డిసెంబర్ 14సీమకిరణం** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు నిర్వహించనున్న 28 వ నెహ్రూ కప్ అంతరాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల ఏర్పాట్లను గురువారం ప్రారంభించారు. క్రికెట్ పిచ్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోట మళ్ళ బాలయోగి మాట్లాడుతూ నెహ్రూ కప్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే పిచ్ నిర్మాణం పూర్తిచేసి మైదానాన్ని శోభయమానంగా తీర్చిదిద్దుతు న్నట్లు తెలిపారు. టోర్నమెంట్ లో ఆడేందుకు అనేక క్రికెట్ జట్లుఆసక్తి చూపుతున్నా యని,ఇంకా ఎంట్రీలు పంపాల్సినవారు త్వరగా వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్ములూరి శ్రీనివాస్, కోశాధికారి కుంచాల సదానందం ( సిద్దు ), సభ్యులు లల్లు తదితరులు పాల్గొన్నారు.



# గోవిందపురం రాజు ఆయుర్వేద హెర్బల్ షాప్ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ

**ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 14సీమకిరణం** గోకవరం రోడ్డులో గల కిరణ్ కంటి ఆసుపత్రి ఎదురుగా గోవిందపురం అనువంశిక ఆయుర్వేద హెర్బల్ షాపును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షులు జ్యోతుల నెహ్రూ ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మొదటి కొనుగోలు చేశారు. గోవిం దపురం అనివంషిక ఆయుర్వే ద వైద్యులు గొట్టిముక్కల వెంకట వల్లి సుబ్బరాజు మాట్లాడుతూ మా ఆయుర్వేద షాప్ లో మేము స్వయంగా తయారు చేసిన ఆయుర్వేద సంబంధించిన హెర్బల్స్ అన్ని లభించునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, వెలిశెట్టి శ్రీను, కమ్మిల దుర్గాప్రసాద్, మండపాక అప్పన్న దొర, కొల్లు రామకృష్ణ, మార్నీడి వెంకటేశ్వరరావు, బద్ది సురేష్, రాయి సాయి తదితరులు పాల్గొన్నారు.



# విధ్వంసం కావాలో... సుపరిపాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి

**ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ లక్ష్యం**

**అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం**

**భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం డిసెంబర్ 14 సీమకిరణం :** ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసం, అవినీతి, దౌర్జన్య పాలన కావాలో లేక సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీ పాలన కావాలో నిర్ణయించుకునే సమయం వచ్చిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని కత్తేకొట్టాల, మోటుమర్ల, నిమ్మల కుంట గ్రామాల్లో ఆయన బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. ఇంట్లో ఎవరెవరికి సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉంది.. దాని ద్వారా కలిగే లబ్ధి ఎంత అన్నది తెలియజేశారు. రైతులు, మహిళలకు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని శ్రీరామ్ అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారందరికీ అమ్మకు వందనం, ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 15 వందల ఆర్థిక సాయం కచ్చితంగా అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలా ఏవో సాకులు చూపుతూ పథకాలు ఎగ్గొట్టే పరిస్థితి ఉండదన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అంతే కాకుండా ధర్మవరం నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్నది.. అలాగే ఏ గ్రామానిక ఏది అవసరం అన్నది ఇప్పటికే ఒక ప్రణాళికతో ఉన్నామన్నారు. సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని శ్రీరామ్ అన్నారు.





# కర్నూలు, రాజమండ్రి నగరాలను చేర్చేందుకు తగిన చర్యలు చేపట్టండి

**కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్**

**కర్నూలు డిసెంబర్ 14 సీమకిరణం :** నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్) అనే పథకం కింద కర్నూలు, రాజమండ్రి నగరాలను చేర్చేందుకు అవకాశం ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సమావేశంలో కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ని కోరారు. గురువారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తరాల సమయంలో నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్)లో కర్నూలు జిల్లాను చేర్చే అంశాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా కర్నూల్ ఎంపీ మాట్లాడుతూ నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్) అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2015 సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగిందని, అయితే ఈ పథకంలో కర్నూలు, రాజమండ్రి నగరాలు ఏమైనా ఉన్నాయా ఒకవేళ ఉన్నట్లయితే బడ్జెట్ మాకు ఏ విధంగా ఇస్తారు, ఒకవేళ పథకంలో కర్నూలు రాజమండ్రి నగరాలు లేకపోతే వాటిని ఆ పథకం కింద చేర్చడానికి ఏమైనా అవకాశాలు ఉన్నాయా లేదా?? అని కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీహరిదీప్ సింగ్ పూరి గారిని ప్రశ్నించారు?? ఈ ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీహరిదీప్ సింగ్ పూరి సమాధానం ఇస్తూ నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్) అనే పథకం 2019 మార్చి నెలలో ముగిసిందని, , కొత్తగా ఇతర నగరాలను చేర్చేందుకు అవకాశం లేదని కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీహరిదీప్ సింగ్ పూరితెలియజేశారు.



# క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్లకు బట్టలు, నూతన సంవత్సర క్యాలెండర్స్ పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 14సీమకిరణం :** దుత్తలూరు మండలము, వరికుంటపాడు మండలాల్లో సేవ చేస్తున్న పాస్టర్లకు, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు దుత్తలూరు లోని షెకీనా ప్రార్థన మందిరం నందు సెమీ క్రిస్మస్ ఏర్పాటు చేసి అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎడ్వర్డ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో సేవ చేస్తున్న సంఘ కాపరులకు బట్టలు పంపిణీ మరియు2024 సంవత్సరపు క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగిందని,ప్రతి సంవత్సరం గ్రామాల్లో సేవ చేస్తున్న సంఘ కాపరులకు బట్టలు పంపిణీ చేస్తూ ఉన్నామని, ఈ సంవత్సరముగా కూడా పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జయరాజు,పాస్టర్ అబ్రహం, పాస్టర్ ఆశీర్వాదం, పాస్టర్ జాన్, దుత్తలూరు మండలము, వరికుంటపాడు మండల పాస్టర్లు విశ్వాసులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను కట్టు బానిసలుగా చూస్తున్న జగన్మోహన్ రెడ్డి

**అంగన్వాడీల న్యాయపోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు ...టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**

**పెనుకొండ డిసెంబర్ 14 సీమకిరణం** సోమందేపల్లి మండల కేంద్రంలో గోరంట్ల,సోమందేపల్లి ,పరిగి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సవితమ్మ, ఈ సందర్భంగా సవితమ్మ గారు మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తల గౌరవ వేతనం 4200 నుంచి 10,500 పెంచారు . హెల్పర్ల జీవితాన్ని 6 వేలకు పెంచారు రాష్ట్రంలో 18,000అంగన్వాడి కేంద్రాలను కొత్తగా నిర్మించారని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాల్లో సిబ్బంది జీతాన్ని కేవలం 1000 రూపాయలు పెంచి గొప్పగా చెప్పుకుంటున్నాడు. అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు,



వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని



తెలియజేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ,టిడిపి నాయకులు కార్యకర్తలు సిపిఐ నాయకులు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# ఆడుదాం ఆంధ్ర కు విశేషస్పందన

### అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 14 సీమకిరణం** క్రీడాకారులును ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న





'ఆడుదాం-ఆంధ్ర' కు యువత నుండి విశేష స్పందన లభిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గత కొద్దిరోజుల క్రితం రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీలలో అనంతపురం నగరానికి చెందిన శివతేజ తృతీయ స్థానం లో నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బాడీబిల్డర్ శివతేజ ను అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరుస్తూ రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా క్రీడల్లో యువత రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్ర' కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దొంగ హామీలిచ్చి అంగన్వాడీలను దారుణంగా

# మోసం చేసిన జగన్: నల్లమిల్లి

**అనపర్తి డిసెంబర్14 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి



రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని. ఆనాడు అలవికాని హామీలు ఇచ్చిన జగన్ అంగన్వాడీలను రెచ్చగొట్టి నాటి టిడిపి ప్రభుత్వంపైకి ఉసిగొల్పాడని నేడు అధికారంలోకి వచ్చి అంగన్వాడీలను దారుణంగా మోసం చేసారని. రాజకీయ కక్షతో ఒక చోట వైసిపి నాయకుడు అంగన్వాడీ కార్యకర్తని ట్రాక్టర్లతో త్రొక్కించి చంపించడం, మరోచోట వైసిపి నాయకుని వేధింపులు భరించలేక ఓ అంగన్వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేయడం ఇదంతా జగన్మోహనరెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం కాదా అని ఆయన ప్రశ్నించారు నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్వాడీల సమస్యలను జగన్రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని. హామీలు నెరవేర్చకపోగా అంగన్వాడీలను లాఠీలతో కొట్టించిన ఘనత జగన్ దే అని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న అంగన్వాడీలు జీతాలు పెంచమని అడిగితే జగన్మోహనరెడ్డికి తప్పుగా కనిపించిందా? గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో కీలకపాత్ర వహిస్తున్న అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించమని అడగడంలో తప్పేంటి? సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పడతామన్న అంగన్వాడీలను అరెస్టు చేస్తామని బెదిరించడం సమంజసం కాదని అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మార్చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్రెడ్డి ఆచరణలో మాత్రం వాటిని గాలికొదిలేసాడని. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలను కూడా జగన్ రెడ్డి ఇబ్బందులకు గురిచేస్తున్నారని. గుజరాత్ సంస్థ అమూల్ మీద ఉన్నంత ప్రేమ జగన్ కి అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలపై లేదని. ప్రతీచోట పాల కొరత ఉందని రైతులంతా అమూల్ కే పాలు పోయాలని కోరుతున్న జగన్ పిల్లలు ఆకలితో మాడుతున్నా పట్టించుకోవడం లేదని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలలో నేడు కోత మొదలైందని. ఆదాయ పరిమితి నిబంధన పెట్టి వారిని పథకాలకు దూరం చేస్తున్నారని. నాడు టిడిపి ప్రభుత్వం అంగన్వాడీలకు అనేక పథకాలు అమలు చేసినా జగన్ వారిని రెచ్చగొట్టి టిడిపి ప్రభుత్వంపైకి ఎగదోసారని. అంగన్వాడీ కార్యకర్తలకు చంద్రబాబు గారు 2018 లో 4,200 జీతం ఉంటే దాన్ని 6,300 కి మరోసారి జూలై 2018 లో 10,500 కి పెంచారని ఈరోజు జగన్ కేవలం వెయ్యి రూపాయిలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నాడని అంగన్వాడీల సమ్మెకు టిడిపి పూర్తిగా మద్దతు పలుకుతుందని వారికి టిడిపి తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యానిర్వాహక కార్యదర్శి శ్రీను,రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బాబురావు,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు,తాతారెడ్డి,తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యానిర్వాహక కార్యదర్శి బాసి, నాయకులు పాల్గోన్నారు.

### చిన్న గొట్టిగలు తపాలా కార్యాలయం వద్ద

# నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 14 సీమకిరణం :** చిన్న గొట్టిగల్లు లోనితపాల కార్యాలయం ఎదుట ఉద్యోగుల కేంద్ర ప్రభుత్వాని కి తపాలా ఉన్నత అధికారులు తీరుకు నిరసనగా



గురువారం చిన్న గొట్టిగల్లు తపాలా కార్యాలయం వద్ద నివేదాలు చేస్తూ బైఠాయించారు. ఈ నెల 12వ తేదీ మంగళవారం నుండి గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘాల పిలిపి మేరకు సమ్మెకు తెలిపిన మేరకు అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ (ఏ ఐ జి డి ఎస్ యు) యూనియన్ నాయకులు ఏడవ వేతన కమిటీ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ఉద్యోగులకు న్యాయపరంగా అందాల్సిన ఫలాలను ఇవ్వలేదన్నారు. యూనియన్ నాయకులు పలు దఫాలుగా ఉద్యోగ సంఘాలు తపాలా అధికారులతో జరిపిన చర్యలు విఫలం కావడంతో నెరవేదిక సమ్మెకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా సివిల్ సర్వెంట్ హోదా 8 గంటల పని భారం అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులు ఇప్పటివరకు అమలు చేయను హామీల సాధన కోసం చేస్తున్న సమ్మెలో గ్రామీణ తపాల ఉద్యోగులు రిటైర్డ్ మెంట్ గ్రాటియేట్ మరియు శివరెన్ అమౌంట్ ఐదు లక్షల వరకు పెంపును వెంటనే అమలుపరచాలని సీనియర్ గ్రామీణ తపాల ఉద్యోగులు మూల వేతనమును సీనియారిటీ ప్రతిపాదికను ఇంక్రిమెంటును క్రమ వర్ధీకరిస్తూ వెంటనే అమలు పరచాలని మరియు విధులు నిర్వహిస్తూ చనిపోయిన గ్రామీణ తపాల కుటుంబాలకు సభ్యులకు ఐదు పర్సెంట్ కారుణ్య నియమాకాలు కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం నియమాకాల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పీలేరు బ్రాంచ్ సెక్రటరీ కె సుబ్రమణ్యం పి కోదండ రామిరెడ్డి పి అయ్యప్ప సుబ్రమణ్యం యాసీన్ ధర్నాలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

### సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు మార్తమ్మ

### అంగన్వాడీ కార్యకర్తలు అంటే అంత చులకన అయిపోయారా!...కరోనా కష్టకాలంలో మా సేవలు మర్చిపోయారా!

**బిక్కవోలు డిసెంబర్14 సీమకిరణం:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మూడో రోజు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె కొనసాగుతున్న విషయం విధితమే అయితే మూడవరోజు మద్దతుగా సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలు మార్తమ్మ అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపేందుకు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను అన్ని విధాల మోసం చేసిందని పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో కన్నా ఎక్కువగా జీతభత్యాలు ఇస్తామని హామీ ఇచ్చారని కానీ అక్కడ అంగన్వాడీ కార్యకర్తకు సుమారు 14000 ఇస్తూ ఉంటే ఇక్కడ పదివేలతో సరిపెడుతున్నారని అంతేకాకుండా రెండు రోజులు సమ్మె నిర్వహించి మూడవరోజు అనగా 14వ తేదీన సమ్మె కొనసాగిస్తూ ఉంటే అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు తీర్చకపోగా పంచాయతీ కార్యదర్శి ఎం ఎన్ కే లు వాలంటరీల సహాయంతో అంగన్వాడీ కేంద్రాలకు వేసి ఉన్న తాళాలను పగలగొట్టి డ్వాక్రా మహిళలు యానిమేట్లతో భోజనాలు వండించి అంగనవాడి విద్యార్థులకే కాకుండా ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులను కూడా తీసుకుని వచ్చి భోజనాలు పెట్టడం చేస్తున్నారని విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఉద్యోగం నుండి తొలగించడానికి మీరెవరని ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రణాళికని మీరు ఆ విధంగా చేస్తే తదుపరి చర్యలకు మీరే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆమె హెచ్చరించారు అంతేకాకుండా పిల్లలకు గర్భిణీ స్త్రీలకు విలువైన పోషక ఆహారాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం



నీరుగారుస్తుందని ఇకనుండి అలా చేస్తే ఊరుకునేది లేదని అంతేకాకుండా అనేక రకాల యాప్లతో అంగన్వాడీ కార్యకర్తలను విసిగిస్తున్నారని అటువంటి యాప్ల లేకుండా మా విధులు మేము నిర్వర్తించుకునేలా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి అంతేకాకుండా మా విలువైన 17 డిమాండ్లను అనగా అంగన్వాడీలకు కనీసవేతనం రూ? 26000/-లు ఇవ్వాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలని,మినీ సెంటర్ని మెయిన్ సెంటర్గా మార్చాలి. వర్కర్తో సమానంగా వేతనం ఇవ్వాలి.మినీ సెంటర్స్ వర్కర్స్ కి ప్రమోసన్స్ ఇవ్వాలి. ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలకు పెంచాలి. వేతనంలో సగం పెన్షన్గా ఇవ్వాలి,హెల్పర్ల ప్రమోషన్లకు నిబంధనలు రూపొందించాలి,ప్రమోషన్ వయోపరిమితి 50 సం. లకు పెంచాలి. రాజకీయ జోక్యం అరికట్టాలి, అంగన్వాడీలకు భీమా సౌకర్యం కల్పించాలి, ఉద్యోగంలో ఉండగా ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాస్ని ప్రభుత్వమే నేరుగా



సెంటర్లకు సరఫరా చేయాలి. 2017 నుండి పెండింగ్లో ఉన్న టి.ఎ. బకాయిలు, ఇతర బిల్లులు వెంటనే వచ్చేలా చూడాలి సమావేశాలకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలిలోపేతం చేయాలి,ఎఫ్.ఆర్.ఎస్. ని రద్దుచేయాలి. ఆది యాన్పుల ఒకే యాప్ మార్చాలి. వేతనంతో కూడిన మెడిక ఉన్వాలి. రిటైర్మెంట్ వయస్సు 62 సం?లకు పెంచాలి.ఆగిపోయిన సూపర్ వైజర్ పోస్టులును వెంటనే భర్తీ చేయాలిఉందని ఆ విధంగా చేయాలని అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తల పట్ల చులకన భావం విడిచి పెట్టాలని కరోనా కష్టకాలంలో అంగన్వాడీ కార్యకర్తలు అందించిన సేవలు గుర్తించుకోవాలని ఆమె కోరారు అనంతరం అంగనవాడి కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలంటూ పలు నినాదాలు చేస్తూ వినతిపత్రాన్ని ఎమ్మార్వోకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేపటి నుండి జిల్లాలోని...

# అన్ని అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలి

### మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి

### ఐకెపి, మహిళా పోలీస్, గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ మహిళా సిబ్బంది అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు

**శ్రీ సత్యసాయి/పుట్టపర్తి డిసెంబర్ 14 సీమకిరణం :** రేపటి నుండి జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు 100 శాతం ఉదయం 9 గంటలకే పనిచేయాలని అందుకు జిల్లాలోని వివిధ శాఖలలో



పనిచే యుచున్న మహిళా సిబ్బందికి విధులు నిర్వహించుటకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయుచున్నామని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు సమ్మె వలన ప్రత్యమ్య ఏర్పాట్లపై మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, ఐ సి డి ఎస్ పి డి లక్ష్మీ కుమారి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సమ్మె కారణంగా అత్యంత అణగారిన వర్గాలకు చెందిన బాలింతలు, పసిపిల్లలు, చిన్నారులు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం నిలిచిపోయే ప్రమాదం ఉంది. అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సంబంధిత మండల అధికారులకు, ఐకెపి సిబ్బందికి, మహిళా పోలీసులు, రేపటినుండి ఆయా అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, పర్యవేక్షణలో అంగన్వాడి కేంద్రాల అజమాయిస్ ఉండాలని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో తాహసిల్దార్ పర్యవేక్షణలో కార్యక్రమంలో చేపట్టాలని తెలిపారు. వివిధ పాఠశాల అనుబంధంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు మిడ్ డే మీల్స్ ఏజెన్సీకే కార్యక్రమాలు చేపట్టే విధంగా డిఇఓ మరియు ఐ సి డి ఎస్ పి డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, జిల్లాలో 2824 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. గర్భిణీలు12482 మంది, బాలింతలు12333, చిన్నపిల్లలు 0-6 వయసు కలిగిన వారు సుమారు 80 వేలమంది ఉన్నారు. వారందరినీ కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కు చట్టం ను వెంటనే రద్దు చేయాలి

### ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు

**ధర్మవరం డిసెంబర్ 14 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్



23ని వెంటనే రద్దు చేయాలని ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో రెండవ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు, బిసి న్యాయవాదుల సంఘం, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు- సాకే నరేష్, ఆర్ ఆర్ ఎస్ వి వి, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు బాబావలి, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొని మద్దతు పలికారు. ఈ చట్టం గూర్చి ప్రజల్లోకి పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు. రెండవ రోజు దీక్షలో న్యాయవాదులు కిషోర్ కుమార్, రామాంజనేయులు, మహేష్, బిల్లే రవీంద్ర, అశోక్ కుమార్ టి. బాబులు ఉన్నారని వారు తెలిపారు.

# పుట్టపర్తి విదేశీయురాలి ఇంట్లో అద్భుతం

### సత్యసాయి విగ్రహం మెడలో నాగాభరణం

**పుట్టపర్తి డిసెంబర్ 14 సీమకిరణం:** సత్యసాయి జిల్లాలో అద్భుతం జరిగింద. సత్యసాయి బాబా పాలరాతి విగ్రహం మెడలో నాగుపాము చుట్టుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. పుట్టపర్తి పరిధిలోని




బ్రాహ్మణపల్లి సమీపంలో ఉన్న ఆర్గసంగ్ విల్లాస్ గృహ సముదాయంలో సోమవారం ఈ దృశ్యం కనిపించింది. ఈ వీడియో వైరల్ కావడంతో ఒకరోజు ఆల స్యంగా బయటపడింది. అమెరికాకు చెందిన ప్యాటీ క్రైన్మెన్ అనే భక్తురాలు సాయిబాబా విగ్రహాలతో మందిరాన్ని నిర్మించింది. నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఇంతలో అనుకోకుండా ఒక పెద్ద నాగుపాము తన ఇంటిలో దేవుడి మందిరంలోకి వచ్చింది. సత్యసాయి బాబా విగ్రహం మెడకు చుట్టుకుని విగ్రహాన్ని ముద్దాడుతూ కనిపించింది. కొద్దిసేపటి తర్వాత ఆమె ఈ విషయాన్ని గమనించారు. ఆమె ఈ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపోయారు.. వెంటనే ఇరుగుపొరుగున ఉంటున్నవారిని పిలిచి విషయం చెప్పింది. అందరూ అక్కడకు చేరుకుని నాగుపాముకు పాలు, నీళ్లు తాపి.. పసుపు, కుంకుమ, పూలు చల్లుతూ పూజలు చేశారు. నాగుపాము కొన్ని గంటల పాటు విగ్రహాన్ని చుట్టుకుని పడగవిప్పి ఆరాధిస్తున్నట్లుగా అక్కడే ఉండి పోయింది. ఈ దృశ్యాన్ని చూడటానికి భక్తులు ఎగబడ్డారు. నిజంగా ఈ ఘటన దేవుడి మహిమ అంటున్నారు.

### సీతానగరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట అంగన్వాడీల

# సమ్మెకు మద్దతు తెలిపిన - బొడ్డు

**తూర్పుగోదావరి/సీతానగరం డిసెంబర్ 14 సీమకిరణం:** ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె 3 వ రోజు కొనసాగింది. కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, నాణ్యమైన ఫీడింగ్ సరఫరా చేయాలని కోరుతూ న్యాయమైన తమ డిమాం డ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్ వాడీలు పెద్దఎత్తున నినాదాలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై బెదిరింపు దోరణులకు పాల్పడుతుం దని ఇది మంచిది కాదని తెలిపారు. అంగన్వాడీలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. చర్చలకు పిలిచి సమస్యపరిష్కరించ కుండా అంగన్వాడీలను తొలగిస్తామని





ముఖ్యమంత్రి చెప్పమన్నాడని చెప్పడం చాలా దారుణమన్నారు. సమ్మె హక్కు కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్నదని దానిని ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అంగన్వాడీల పోరాటానికి సంఘీభావం తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతంలో పేద ప్రజలకు పౌష్టికాహారంఅందిస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. గ్రాడ్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. రాజకీయ వత్తిడులు అంగన్వాడీలకు ఉండకూదన్నారు. అంగన్వాడీల పోరాటాన్నికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే వర్గీయులు ఫైర్

**ధర్మవరం డిసెంబర్ 14 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం మాజీ ఎమ్మెల్యే తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన వర్గీయులు గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నిన్నటి రోజున ఎమ్మెల్యే విలేకరిని ను దుర్విసులాడడం హేయమైన చర్య అని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలు నీ మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. నబి రసూల్ మాట్లాడుతూ.. ఎలక్షన్లు ఎప్పుడు ఎప్పుడు వస్తాయని ధర్మవరం ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఎలక్షన్లో రాగానే పట్టణ ప్రజలందరూ కలిసి మాజీ ఎమ్మెల్యే గోనగుంట్ల సూర్యనారాయణ గెలిపించాలని వారు ఎదురుచూస్తున్నారని అన్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ గతంలో చేసిన సేవలను ప్రజలందరూ గుర్తించుకొని 2024




ఎలక్షన్లో ఆయన్ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్టణంలోని చేనేత పరిశ్రమకు చెందిన వారికి జాకార్డులు పెరిదర పరికరాలను అందజేశారని. ముత్యకారులకు ఐస్ బాక్సులు, వలలు, 2016లో 20 లక్షల చేప పిల్లలను ధర్మవరం చెరువులోకి వదిలినటువంటి వ్యక్తి అని పేర్కొన్నారు. వచ్చే ఎలక్షన్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, రాప్తాడు రాము, నబి రసూల్, బొడుగుల గిరిధర్, దుస కృష్ణ, తుంపర్తి పరమేష్, నారాయణస్వామి, దంపెట్ల అంజి, హరి, నారాయణస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com